తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 266 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 5 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.








### నాడు కారు.. సారు.. పదహారు

# నేడు తెలంగాణ గళం...బలం

## బిఆర్ఎస్‌ను ఆదరిస్తే ప్రజలకు వచ్చే లాభం

## రెండు జాతీయ పార్టీలను కాదని ఓటేస్తారా?

2 లో..

గత పార్లమెంట్ ఎన్నికల్లో 9మందిని గెలిపించారు. సారు..కారు..పదహారు అన్న నినాదంతో ముందుకు వెళ్లగా 9మందిని గెలిపించారు. బిజెపికి నలుగురిని, కాంగ్రెస్‌కు ముగ్గురిని, ఎంఐఎంకు ఒక్కరిని గెలిపించారు. 9మందితో గులాబీ బాస్ ఏం సాధించారు. మొక్కుబడిగా వినతిపత్రాలు ఇచ్చి మిన్నకున్నారు. కేంద్రాన్ని నిలదీసి ఒక్కటంటే ఒక్క పని చేయించలేదు. లోపాయకారి ములాఖాత్‌లు తప్ప ఒరిగిందేమీ లేదు. అలాంటి వారు మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి ఏం సాధిస్తారు. ప్రజలు వీరిని గెలిపించి..ఓటును దుర్వినియోగం చేసుకోవడం తప్ప చేసేదేమీ లేదు. తెలంగాణ బలం.. తెలంగాణ గళం.. తెలంగాణదళం పార్లమెంట్‌లో ఉండాలని అంటున్న కెటిఆర్.. గతాన్ని నెమరేసుకుంటే మంచిది.

- తెలంగాణ బ్యూరో, జనవరి 04 (తీన్మార్ న్యూస్)





# కాంగ్రెస్ పార్టీలో విలీనమైన వైఎస్ఆర్‌టీపీ

## రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీలో చేరిన వై.ఎస్. షర్మిల

న్యూఢిల్లీ, జనవరి 04 (తీన్మార్ న్యూస్): యువజన శ్రామిక రైతు తెలంగాణ పార్టీ (వైఎస్ఆర్‌టీపీ) అధినేత వై.ఎస్. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. తన పార్టీ వైఎస్ఆర్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. వై.ఎస్. షర్మిల తన భర్త అనిల్‌తో

మిగతా 2 లో

# అద్దెబస్సుల ఓనర్లతో చర్చలు సఫలం

## నేటి నుండి యథావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని స్పష్టం



హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అందుబాటులోకి తీసుకొచ్చినప్పటి నుంచి ప్రయాణికులు ఇబ్బందికి గురయ్యారు. ఈ మేరకు ఫిర్యాదులు కూడా సంస్థకు అందాయి. దీనిపై స్పందించిన టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అద్దె బస్సులను కోరుతూ పత్రిక

మిగతా 2 లో

# బ్యాంకు ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ మెంటెనేన్స్ పై ఆర్బిఐ కీలక నిర్ణయం

## ఈ కేటగిరి ఖాతాలపై పెనాల్టీలు విధించవద్దని ఆదేశాలు జారీ

తెలంగాణ బ్యూరో, జనవరి 04 (తీన్మార్ న్యూస్): బ్యాంకు ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీ ఛార్జీలు విధిస్తుంటుంది. బ్యాంకు అకౌంట్లో మినిమమ్ బ్యాలెన్స్ విధానం ఒక్కోనగరంలో ఒక్కో విధంగా ఉంది. అయితే ప్రతి నెల కనీస బ్యలెన్స్

మిగతా 2 లో




# ఇకపై ప్రజా పాలన కార్యక్రమాన్ని 4నెలలకు ఒకసారి నిర్వహిస్తాం



ఇప్పుడు దరఖాస్తు చేయనివారు తర్వాతి సదస్సుల్లో అప్పై చేసుకోవచ్చు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడి

.. వివరాలు 2లో

# రాష్ట్రంలో జనవరి 29న రెండు ఎమ్మెల్సీ పదవులకు పోలింగ్

## ఆసక్తిగా మారిన ఎమ్మెల్సీ ఎన్నిక




2

# తెలంగాణలో కానిస్టేబుల్ భర్తీకి హైకోర్టు నుండి లైన్ క్లియర్

## 4 వారాల్లో కానిస్టేబుల్ సెలక్షన్ ప్రాసెస్ పూర్తి చేయాలి : హైకోర్టు




2

# లాండ్రీ, ధోబీ, హెయిర్ కటింగ్ సెలూన్‌లకు 250యూ. ఉచిత విద్యుత్

## అధికారులు కనెక్షన్ కట్ చేయరు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



2

# బీఆర్ఎస్ భవన్‌కు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ


## పార్టీ ఆఫీస్లో నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య కార్యకలాపాలు



2

# నాడు కారు..సారు..పదహారు
# తెలంగాణ గళం.. బలం





తెలంగాణ బ్యూరో, జనవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేకుండా కొట్లాడాలంటే..తెలంగాణ ప్రయోజనాల కోసం పేగులు తెగేదాక అవసర మైతే నిలబడాలి.. కలబడాలంటే బీఆర్ఎస్‌కి మాత్రమే అని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదం. అంతగా బలం ఉండి చేసిందేమీ లేదు. సొంత పనులు చేసుకోవడం, అధికార దర్పం వెలగబెట్టడం తప్ప మరోటి ఉండదు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కెసిఆర్ సిఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. నిజానికి ప్రజల సంగతి పక్కన పెడితే కెటిఆర్ , ఆయన కుటుంబ సభ్యులు మాత్రం బాధపడుతూనే ఉంటారు. తెలంగాణ అన్న పదం తీసేసి భారత రాష్ట్ర సమితి అన్న పేరును పెట్టుకున్నప్పుడే వారికి పేగుబంధం తెగింది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు అడగాలనుకున్న కాన్సెప్ట్‌కు.. పార్టీ పేరుకు మ్యాచ్ కావడం లేదు. అసలు ఇలా అడగాల్సి వస్తుందని ఊహించి ఉంటే.. పార్టీ పేరు మార్చి ఉండేవారు కాదేమో.. ! అందుకే ఇప్పుడు మళ్లీ
పార్టీని టిఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్ కొందరు గులాబీనేతల్లో వ్యక్తం అవుతోంది. సెంటిమెంట్లను బలంగా నమ్మే గులాబీ నేతలు దీనిపై కసరత్తు చేస్తారా అన్నది చూడాలి. భారత రాష్ట్ర సమితికి ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు డూ ఆర్ డై అనే పరిస్థితిని తీసుకు వచ్చాయి. ఓసారి ఓడిపోయిన వెంటనే ఎన్నికలు ఎదుర్కోవడం ఏ పార్టీకి అయినా కష్టమే. ఇప్పటికే పరాజయం ఎదురైనందున ఇప్పుడిప్పుడే కోలుకోవడం కష్టం. బీఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీకి దాదాపుగా ఇది అసాధ్యం అని చెప్పాల్సిందే. అలాంటి పరిస్థితిని ఎదుర్కొని పార్టీని మళ్లీ విజయతీరాలకు చేర్చడానికి ఇప్పుడు కేసీఆర్, కేటీఆర్ సిద్ధమయ్యారు. అయితే ప్రజల్లో పూర్తిగా ప్రజాదరణ కోల్పోయాక మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబితే ప్రజలు నమ్మరు. లోక్‌సభ ఎన్నికల్లో వారి ముందున్న అసలు సవాల్.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలో ప్రజలకు చెప్పడం. అసెంబ్లీకే వద్దనుకున్న ప్రజలు పార్లమెంట్‌కు బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేస్తారన్న సందేహం సహజంగానే వస్తోంది. ఎందుకంటే పార్లమెంట్‌కు ఎన్నికయి వీరు ఒరగబెట్టేదేమీ లేదు.అందుకే మళ్లీ సెంటిమెంట్ పాచికను ముందుకు తెస్తున్నారు. చివరికి తెలంగాణ బలం, తెలంగాణ గళం , తెలంగాణ దళం బీఆర్ఎస్ కాబట్టి ఓటేయాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాయిస్ బలంగా వినిపించాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని ప్రజలకు చెప్పాలనుకుంటున్నాట్లు యువరాజు ప్రకటించారు. తెలంగాణలో 2014లో జమిలీ ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకే సారి జరిగాయి. 2018లో కేసీఆర్ ఆరు నెలలు ముందస్తుగా ఎన్నికలకు వెళ్లారు. అప్పుడు ఆయన ఆలోచన వేరే విధంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జమిలీగా జరిగితే జాతీయ అంశాల ప్రాతిపదికగా ఓటింగ్ జరుగుతుందని అదే జరిగితే తనకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో ఆయన ముందస్తుకు వెళ్లారు. అసెంబ్లీలో మంచి ఫలితం సాధించారు. రెండోసారి గెలిచిన ఊపులో పార్లమెంట్ ఎన్నికల్లోనూ స్వీప్ చేయవచ్చని అనుకున్నారు. సారు కారు పదహారు నినాదంతో ఎన్నికలకు వెళ్లారు. కానీ ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు ఆసక్తి చూపించలేదు. నాలుగు సీట్లు బీజేపీకి, మూడు సీట్లు కాంగ్రెస్ కు ఇచ్చారు. ఒక సీటు మజ్లిస్ ఖాతాలో ఎలాగూ పడుతుంది. అంటే.. బీఆర్ఎస్ నెంబర్ 9 దగ్గరే ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి లోక్ సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. కానీ ఈసారి అధికారంలో లేదు. పరాజయాన్ని ఎదుర్కొని ప్రతిపక్ష పార్టీగా ఎన్నికలకు వెళ్తుంది. ఓ వైపు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు దూకుడుగా వెళ్తున్న కాంగ్రెస్ , మోదీ మానియా ఇంకా ఉందని హడావుడి చేస్తున్న బీజేపీలను తట్టుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా అంగీకరిస్తున్నారు గనకనే.. తెలంగాణ సెంటిమెంట్ ను నమ్ముకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు లేకపోతే తెలంగాణకు ఢిల్లీలో వాయిస్ ఉండదని నమ్మించే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మరు. ఎందుకంటే గతంలో వాయిస్ ఇచ్చినా ఒరిగిందేమీ లేదని ప్రజలకు తెలుసు. బీఆర్ఎస్ అని జాతీయ పార్టీగా మార్చినందున... తెలంగాణ కోసమే కొట్లాడుతామని తమను గెలిపించాలని కోరితే ప్రజలు నమ్ముతారా అన్నది కూడా ముఖ్యమే. ఎందుకంటే కాంగ్రెస్ ఎంపిలను గెలిపిస్తే కనీసం ఇక్కడ ప్రభుత్వం ఉన్నందన ఉపయోగం ఉంటుంది. బిజెపి ఎంపిలను గెలిపిస్తే కనీసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా అయినా ప్రయోజనం చేకూరుతుంది. ఈ రెండు పార్టీలను కాదని బిఆర్ఎస్‌ను గెలిపించడానికి ఉన్న ప్రాతిపదిక ఏదీ లేదనే చెప్పాలి. బిఆర్ఎస్‌తో పలు రాష్ట్రాల్లో కాలుమోపిన వారు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడుతారంటే నమ్మశక్యంగా లేదు.
తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని జాతీయ పార్టీల చేతుల్లోకి తెలంగాణ వెళ్తే ఆగమవుతుందని ఎంతగా చెప్పినా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పట్టించుకోలేదు. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో పట్టించుకుంటారన్న గ్యారంటీ లేదు. అందుకే బీఆర్ఎస్ ఆందోళన చెందుతోంది. బీఆర్ఎస్‌కు ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు అత్యంత విషమ పరీక్ష. గెలవకపోతే పార్టీని కాపాడుకోవడం చాలా కష్టమవుతుంది. అందుకే వదిలేసిన తెలంగాణ సెంటిమెంట్‌తో మరోమారు ప్రజలను మోసం చేసేందుకు బయలుదేరుతోంది.

## ఇకపై ప్రజా పాలన కార్యక్రమాన్ని 4నెలలకు ఒకసారి నిర్వహిస్తాం

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం హామీలైన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తోంది. డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6వ వరకు జరిగే ఈ ప్రొగామ్‌లో సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం తెలిపింది. దీంతో ఆరు గ్యారెంటీల కోసం ప్రజలు పెద్ద ఎత్తున అప్లికేషన్లు పెట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా పాలనపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇకపై ప్రజా పాలన కార్యక్రమాన్ని నాలుగు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రజలకు శుభవార్త చెప్పారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకోని వారు తర్వాతి సదస్సుల్లో అప్లై చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రజా పాలన కార్యక్రమ అమలుపై ఇవాళ అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 6 నుండి 17 వరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల డేటా ఎంట్రీ చేస్తామని తెలిపారు. ఈ నెల 17 లోపు అన్ని అప్లికేషన్ల డేటా ఎంట్రీ కంప్లీట్ చేయాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రాల్లోనూ డేటా ఎంట్రీ ప్రక్రియ చేపడతామన్నారు. అప్లికేషన్ల డేటా ఎంట్రీపై రాష్ట్రస్థాయి సిబ్బందికి ఈ నెల 4వ తేదీ, జిల్లా స్థాయి సిబ్బందికి 5వ తేదీన ట్రైనింగ్ ఇస్తామని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డ్ ప్రామాణికంగా లబ్ధిదారుల డేటా ఎంట్రీ నమోదు చేస్తామని పేర్కొన్నారు. కాగా, కొందరు లబ్ధిదారులు అన్ని పత్రాలు లేకపోవడంతో ప్రస్తుతం జరుగుతోన్న ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. తమకు ఆరు గ్యారెంటీలు అందవని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో నాలుగు నెలలకు ఒకసారి ప్రజా పాలన నిర్వహిస్తామని చెప్పడంతో రిలీఫ్ అవుతున్నారు.

## బ్యాంకు ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ మెంటేనేన్స్‌పై ఆర్బిఐ కీలక నిర్ణయం




మొదటి పేజీ తరువాయి

మెయింటెన్ చేయాల్సి ఉంటుంది. లేకుంటే మీకు పెనాల్టీ ఛార్జీలతో పాటు జీఎస్టీ కూడా వడ్డిస్తుంటుంది. అయితే ఇటీవల కొన్ని బ్యాంకులు మినిమమ్ బ్యాలెన్స్ ఉండటం తొలగించింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విధానం పాటిస్తున్నాయి. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెండు సంవత్సరాలుగా ఎలాంటి కనీస బ్యాలెన్స్ ఉండని అకౌంట్లపై ఎలాంటి పెనాల్టీ ఛార్జీలు విధించవద్దని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. క్లెయిమ్ చేయని బ్యాంక్ డిపాజిట్ల మొత్తాన్ని తగ్గించడానికి రిజర్వ్ బ్యాంక్ తీసుకున్న అనేక చర్యలలో పై మినిమమ్ బ్యాలెన్స్ రుసుము నిర్ణయం ఒకటి. రెండేళ్ల కంటే ఎక్కువ లావాదేవీలు జరగని ఖాతాలను బ్యాంకులు పనిచేయని ఖాతాలుగా గుర్తిస్తాయి బ్యాంకులు. ఇప్పుడు ఆర్బీఐ ఈ చర్యను మార్చింది.
బ్యాంకు ఖాతాల్లో కనీస నిల్వ ఉండాలి. కొన్ని బ్యాంకుల్లో జీరో బ్యాలెన్స్ సౌకర్యం ఉంది. జీతాల ఖాతాలకు కూడా ఈ ప్రత్యేక హక్కు ఉంది. హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ వంటి బ్యాంకుల్లో కనీస నిల్వ మొత్తం రూ.10,000. కొన్ని బ్యాంకుల్లో రూ.1,000 నుంచి రూ.10,000 వరకు కనీస నిల్వ ఉంటుంది. మినిమమ్ బ్యాలెన్స్ లేకపోతే బ్యాంకులు జరిమానాలు విధిస్తాయి. మినిమమ్ బ్యాలెన్స్ లేకుండా చాలా సంవత్సరాలుగా పనిచేయని ఖాతాలకు అనేక వేల రూపాయల జరిమానా విధించవచ్చు. ఒకవేళ, కస్టమర్ తన పాత ఖాతాను పునరుద్ధరించాలనుకుంటే, పెనాల్టీ చెల్లించడానికి వెనుకాడుతారు. దీన్ని నివారించడానికి మినిమమ్ బ్యాలెన్స్ ఫీజు వసూలు చేయవద్దని ఆర్‌బిఐ బ్యాంకులకు తెలిపింది. ఆర్బీఐ నిర్ణయంతో చాలా మందికి రిలీఫ్ అవుతుంది.

## అద్దెబస్సుల ఓనర్లతో చర్చలు సఫలం

మొదటి పేజీ తరువాయి

ప్రకటన ఇచ్చారు. అవి నిత్యం రోడ్లపై తిరుగుతూ ఉన్నాయి. అయితే ఈ నేపథ్యంలో వారికి వచ్చిన పలు సమస్యలపై సజ్జనార్ తో సమావేశమయ్యారు అద్దె బస్సు ఓనర్లు. తాజాగా ఏర్పాటైన ఈ సమావేశంలో చర్చలు సఫలం అయినట్లు మీడియాకు వెల్లడించారు ఆర్టీసీ ఎండీ సజ్జనర్. బస్ భవన్‌లో అద్దె బస్సు ఓనర్ల సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశం ముగిసిన అనంతరం కొన్ని అంశాలను వివరించారు. అద్దె బస్సు యాజమాన్యాలు కొన్ని సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. వారం రోజుల్లో వారి సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అద్దె బస్సుల యాజమానుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక కమిటీ వేస్తామని చెప్పారు. నేటి నుంచి ఎలాంటి సమ్మె ఉండదని, యథావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి కూడా ఫ్రీబస్ సర్వీస్ ఉంటుందని అలాగే సంక్రాంతికి స్పెషల్ బస్సులను కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బస్సుల్లో ప్రయాణించే ఏ ఒక్కరికీ అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్. సజ్జనార్ తో సమావేశం అనంతరం ఆర్టీసీ అద్దె బస్సుల యాజమానులు మీడియాతో మాట్లాడారు. తమ సమస్యల పరిష్కారం కోసం టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ఐదు సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. ఎండీ సానుకూలంగా స్పందించారని, ఈ నెల 10 వ తేదీ లోపల ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. దీంతో రేపటి నుంచి తలపెట్టిన సమ్మెను విరమించుకుంటున్నామని అద్దె బస్సుల యాజమానులు పేర్కొన్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగవని వివరించారు.

## రాష్ట్రంలో జనవరి 29న రెండు ఎమ్మెల్సీ పదవులకు పోలింగ్

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ పదవులకు సంబంధించి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈ షెడ్యూల్ విడదలయింది. బీఆర్ఎస్ నుంచి హుజూరాబాద్ నుంచి పాడి కౌశిక్ రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి ఎమ్మెల్యేలుగా ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో ఎన్నికయ్యారు. దీంతో వీరిద్దరూ తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ షెడ్యూల్ విడుదలయింది. ఈ రెండు స్థానాలకు సంబంధించి గురువారం షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. జనవరి 11 తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుంది. జనవరి 29న పోలింగ్ జరగనుంది. అలాగే జనవరి 18వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. జనవరి 19న నామినేషన్లను పరిశీలిస్తారు. జనవరి 22న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. అయితే రెండు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్ పోటీకి దింపుతుందా.. లేదా.. అన్నది ఆసక్తికరంగా మారింది.

## తెలంగాణలో కానిస్టేబుల్ భర్తీకి హైకోర్టు నుండి లైన్ క్లియర్

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కానిస్టేబుల్ భర్తీకి లైన్ క్లియర్ అయింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును తాజాగా హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. దీంతో 15,640 కానిస్టేబుల్ పోస్టులకు అడ్డంకి తొలిగినట్లైంది. కానిస్టేబుల్ ప్రశ్నాపత్రంలో 4 ప్రశ్నలకు మార్కులు కలపాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును సెలక్ట్ అయిన కానిస్టేబుల్ అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం తీర్పు ఇచ్చిన డివిజన్ బెంచ్ ప్రశ్నల తప్పిదాలపై ఎక్స్‌పర్ట్ కమిటీ పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని పేర్కొంటూ 4 వారాల్లో కానిస్టేబుల్ సెలక్షన్ ప్రాసెస్ పూర్తి చేయాలని పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డును ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## లాండ్రీ, ధోబీ, హెయిర్ కటింగ్ సెలూన్‌లకు 250యూ. ఉచిత విద్యుత్

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రజక, నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సెలూన్, లాండ్రీ, ధోబీఘాట్‌లకి విద్యుత్ అధికారులు కనెక్షన్ కట్ చేయరని చెప్పారు. ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి లాండ్రీలు, ధోబీ ఘాట్‌లు, హెయిర్ కటింగ్ సెలూన్‌లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఆర్థిక శాఖ బడ్జెట్‌ను విడుదల చేయాలని ఈ మేరకు మంత్రి కోరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమానుగతంగా తప్పకుండా అమలు చేస్తుందని హామీనిచ్చారు. ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ భవన్ కు రెవెన్యూ అధికారులు నోటీసీలు జారీ

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన తర్వాత బిఆర్ఎస్ కు షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. తాజాగా హైదరాబాద్ బంజరాహిల్స్ లోని బీఆర్ఎస్ భవన్ కు రెవెన్యూ అధికారులు నోటీసీలు జారీ చేశారు. పార్టీ ఆఫీస్ లో నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని నోటీసులో పేర్కొంది. పార్టీ కార్యాలయంలో కొనసాగుతోన్న టీవీ ఛానెల్ ను మరో చోటికి మార్చుకోవాలని స్పష్టం చేసింది. న్యూస్ ఛానెల్ ఎప్పటిలోగా ఖాళీ చెస్తారో వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ భవన్ ఇన్ ఛార్జ్ శ్రీనివాస్ రెడ్డికి నోటీసులు ఇచ్చింది. పార్టీ వ్యవహారాలకు సంబంధించిన ఆఫీసులో 2011 నుంచి టీవీ ఛానల్ వ్యవహారాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై గతంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఆ పార్టీ ఛానెల్ ను మరో భవనానికి షిఫ్ట్ చేసే ప్రయత్నాలు ఇప్పటికే మొదలు పెట్టింది. ఇంతలోనే రెవెన్యూ శాఖ అధికారులు నోటీసులు పంపారు. ఈ నోటీసులపై తెలంగాణ భవన్ కు చెందిన వారు మీడియాకు వివరణ ఇవ్వడానికి నిరాకరించారు. ఇప్పటికే పలువు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు అందిన సంగతి తెలిసిందే. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆయన భార్య పేరుపై ఆర్మూర్ ఆర్టీసీ స్థలాన్ని లీజ్ కు తీసుకున్నారు. ఆ తర్వాత అద్దె చెల్లించలేదు. అలాగే కరెంట్ బిల్లు కూడా చెల్లించలేదు. దీంతో అధికారులు నోటీసులు జారీ చేశారు. అలాగే జీవన్ రెడ్డి ఆయన భార్య పేరుపై స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లో లోన్ తీసుకుని వడ్డీ, అసలు కట్టలేదు. దీంతై వారు కూడా నోటీసులు జారీ చేశారు. అలాగే మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కూడా కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఆయన ఎస్టీల భూములు కబ్జా చేశారని ఆరోపణలు వచ్చాయి.

## కాంగ్రెస్ పార్టీలో విలీనమైన వైఎస్ఆర్‌టీపీ

మొదటి పేజీ తరువాయి

కలిసి గురువారం ఉదయం ఎఐసీసీ కార్యాలయానికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమక్షంలో వై.ఎస్. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. వై.ఎస్. షర్మిలకు కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలను అప్పగించే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఏపీసీసీ చీఫ్ బాధ్యతలను షర్మిలకు అప్పగిస్తారనే ప్రచారం కూడ లేకపోలేదు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించే యోచనలో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నట్టుగా సమాచారం. రెండు తెలుగు రాష్ట్రాల్లో షర్మిల సేవలను ఉపయోగించుకొనే అవకాశం ఉంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే వైఎస్ఆర్‌టీపీని కాంగ్రెస్ లో విలీనం చేసే ప్రక్రియ తెరపైకి వచ్చింద. ఈ విషయమై రాహుల్ గాంధీ, సోనియా గాంధీలతో వై.ఎస్ షర్మిల చర్చించారు. ఈ చర్చలు ఫలవంతమయ్యాయని షర్మిల అప్పట్లో ప్రకటించారు. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ నేతలు వై.ఎస్. షర్మిల కాంగ్రెస్ లో చేరికను వ్యతిరేకించారు. దీంతో వైఎస్ఆర్‌టీపీ విలీన ప్రక్రియ వాయిదా పడింది. ఈ ఏడాది ఏప్రిల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో వై.ఎస్. షర్మిల ద్వారా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని ఆ పార్టీ భావిస్తుంది. వైఎస్ఆర్‌సీపీలో అసంతృప్త నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే ప్రచారం సాగుతుంది. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి కాంగ్రెస్ లో చేరుతానని ప్రకటించారు. నిన్న తాడేపల్లికి వై.ఎస్. షర్మిల వచ్చిన సమయంలో ఆళ్ల రామకృష్ణా రెడ్డి కూడ ఆమెతో పాటు ఉన్నారు. వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తున్నారు జగన్. ఈ తరుణంలో టిక్కెట్టు దక్కని వైఎస్ఆర్‌సీపీ నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రచారం సాగుతుంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఉపాధి లేని వృద్ధి ప్రమాదకరం

గత ఏడాది బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను దాటి భారత్ 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. 2030 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొంది, ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందని నేటి పాలకులు ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత తరుణంలో గత కొన్ని నెలలుగా జియస్‌టి 1.5 లక్షల కోట్ల రూపాయలు వసూలు అవుతున్నా, సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రోజురోజుకూ పెరుగుతున్నా, ప్రపంచంలోనే అత్యధిక కుబేరులున్న దేశంగా భారత్ ఎదుగుతున్నా, జి20 సమావేశాలు అట్టహాసంగా నిర్వహించినా, భవిష్యత్తులో ఒలింపిక్స్ నిర్వహిస్తాం అని ప్రకటించినా, యావత్ భారత దేశ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవిస్తున్నారా అంటే 'మేడిపండు చూడమేలిమై ఉండు' అనే చందంగా వున్నది అంటే అతిశయోక్తి కాదేమో.

ప్రపంచదేశాలు, భారత్ సర్వసౌకర్యాలతో తులతూగుతున్నది అని భావిస్తున్న తరుణంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉండుట గమనార్హం. నేటికీ సుమారు 28 కోట్ల జనాభా అర్ధాకలితో, 21 కోట్ల మంది అనారోగ్యాలతో, కొన్ని కోట్ల మంది నిరుద్యోగంతో, పోషకాహార లోపంతో 18.7% శాతం జనాభా అందునా 15-24 మధ్యవయసు గల వారిలో 58.1% పోషకాహార లోపం వుండుట దేనికి సంకేతం! కుల, మత, ప్రాంతీయ అసమానతలతో, లింగ వివక్షతో కొన్ని కోట్ల మంది దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారు. మహిళలపై అణచివేతలు, వేధింపులు, అఘాయిత్యాలు, అక్రమ రవాణా, మత్తు బానిసలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్న పాలకులు మధ్య అంకెలు/ ర్యాంకుల అభివృద్ధి చూసి భారత్ మురిసిపోవుట ముమ్మాటికీ ముప్పే. నేటికీ అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, మంచినీరు అందక అలమటిస్తున్న అభాగ్యులు ఎందరో. పేదరికం పెనుశాపంలా దశాబ్దాలుగా వెంటాడుతూనే ఉంది. అయినప్పటికీ కుబేరుల సంఖ్య పెరుగుతూ, కొద్ది మంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతమై ఉండుట జగమెరిగిన సత్యం. ఒక పక్క సంపద పెరుగుతున్నా, పంపిణీ అసమానతలు వలన పేదరికం నానాటికీ పెరుగుతోంది అనే విషయం గుర్తెరగాలి.. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం భారత్ లో తిరిగి ' క్షయ' వ్యాధి విజృంభణకు ప్రధాన కారణం దారిద్ర్యం, పోషకాహార లోపం అని తెలిపారు. 2020-2022 మధ్య కాలంలో 38 లక్షల మంది ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిపోయారు అంటే భారత్ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం అంతా దాదాపు ఉచిత పథకాలకు ఖర్చు చేస్తూ, తిరిగి అధికారంలోకి రావడానికే కేంద్ర, రాష్ట్ర పాలకులు పరితపిస్తున్నారు తప్ప, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నాలు చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికే ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల మంది భారతీయులు విదేశీయులు అయ్యారు. 1970- 90 మధ్య కాలంలో 'మేధోవలసలు' ఎక్కువగా జరిగితే, నేడు దీనికి తోడు 'వ్యాపారవలసలు' కూడా జోరందుకున్నాయి. కారణం ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదు. మౌలిక సదుపాయాల కల్పనలో విఫలం చెందుతున్నది. తరచూ మతపరమైన ఉద్రిక్తతలు, సామాజిక సమస్యల కారణంగా, రాజకీయ విధానాలు వలన పారిశ్రామిక వేత్తలు దేశంలో పరిశ్రమలు స్థాపించకుండా, విదేశీ బాట పడుతున్నారు. కేవలం గత ఏడాది 2022లో 7000 మంది కోటీశ్వరులు విదేశీ పౌరసత్వం తీసుకున్నారు. 2013 -22 మధ్య కాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోవడం జరిగింది. దీంతో ఇక్కడ యువతకు ఉద్యోగావకాశాలు ఎండమావి వలే వున్నాయి. చదువుల్లో నాణ్యతలేకపోవడం, నైపుణ్యాలు లేమితో సతమతమవుతున్న యువతలో ఎక్కువ మంది శారీరక శ్రమపడే అసంఘటిత కార్మికులుగా విదేశీ బాటపడుతున్నారు. కేవలం 5-10% శాతం మాత్రమే శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం కలిగి సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేయడానికి విదేశాలకు వెళ్లుతుంటే, మిగిలిన 90% మంది డ్రైవర్లుగా, పని, వంట మనుషులుగా, భవన నిర్మాణ కార్మికులుగా వలస బాట పడుతున్నారు. గల్ఫ్ దేశాలకు, తైవాన్, ఇజ్రాయెల్, కువైట్ వంటి దేశాల్లో ఇప్పటికే అనేక మంది వెళ్ళడం జరిగింది. ఈ విధంగా సంపన్నులు, వృత్తి నిపుణులు, మేధావులు, విద్యార్థులు విదేశీ బాటపడుతుంటే భవిష్యత్తులో భారత్ పరిస్థితి ఏమిటి అనే ప్రశ్నకు ఆలోచన చేయాలి.కేవలం ఎన్నికలు, అధికారం చుట్టూ తిరిగే పార్టీలు, పాలకులు, ప్రభుత్వాలు ఇకనైనా వాస్తవ అభివృద్ధికి, వలసల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. ప్రతీ ఏటా 25 లక్షల మంది వలస బాటపడుతున్నారు. ఉన్నత విద్య కోసం అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారు. వీరిలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు అధికంగా డండుట గమనార్హం. దేశంలో సరైన వృత్తి, వ్యాపారం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడమే. విదేశాల్లో మెరుగైన జీవితాలు కోసం పయనమైపోతున్నారు. దేశంలో కొత్తఉద్యోగాలు లేకపోవడం, పెరిగే ధరలు, పన్నుల భారం, సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు ప్రజలను కుంగతీస్తున్నాయి. పిల్లల చదువులు ఖరీదుగా మారడం, వైద్య ఖర్చులు అధికంగా ఉండుట, ప్రశ్నించే వారిని అణగదొక్కాలని ప్రయత్నించడం, అరెస్టులు, రకరకాల వివక్షలు వంటివన్నియు భారత్ అభివృద్ధికి సవాల్‌గా మారనున్నాయి. భవిష్యత్తులో భారత్ వెనుకబాటుతనానికి కారణం కానున్నాయి. ప్రతి ఏటా పది కోట్ల మంది యువత ఉపాధి మార్కెట్లోకి వస్తున్నా అవకాశాలు లేవు. ప్రపంచంలోనే అత్యధిక యువత వున్న భారత్, నిరాశ నిస్పృహలకు నిలయంగా మారుతోంది. ఇకనైనా భవిష్యత్తు పరిణామాలు అంచనా వేసి సరిదిద్దుకోవాలి. అంకెలు, సూచీల అభివృద్ధి చూసి ఉబలాట పడకుండా, వాస్తవ పరిస్థితిని అంచనా వేసి, సరైన ప్రణాళికతో ఉత్పత్తి రంగాల బలోపేతానికి కృషి చేయాలి. ఉపాధి కల్పన చేయాలి, ఉపాధి రహిత అభివృద్ధి కొంపముంచుతుందని గ్రహించాలి. వ్యక్తిగత కక్ష, రాజకీయ అసమానతలు మానుకోవాలి. యువత శక్తియుక్తులను సమగ్రంగా వినియోగించుకోవాలి. నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి. నైపుణ్యాభివృద్ధికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. బడ్జెట్‌లో నిధులు ఎక్కువగా కేటాయించి ఖర్చు చేయాలి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, శాస్త్రసాంకేతిక రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టే సున్నితమైన మతం, కులం, భాష, ప్రాంతీయత వంటి అంశాల జోలికి వెళ్ళకుండా, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో పాలన అందివ్వాలి.

# అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

- వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడ
- దిక్కులేని వ్యక్తికి ఉచితంగా వైద్యం
- పవన్ సాయి హాస్పిటల్ యాజమాన్యం కి ప్రశంసలు
- ఇలాంటి వైద్యంతో ప్రజల గుండెల్లో నిలిచారు
- వ్యాపార వేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ ప్రశంస



ప్రమాదం జరిగినప్పటి ఫోటో




పవన్ సాయి హాస్పటల్

హైదరాబాద్, (తీన్మార్ న్యూస్): అరుదైన చికిత్స చేసి విజయవంతం చేసి, వ్యక్తి ప్రాణాలు కాపాడారు. ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడ ఉన్నట్టు సమాచారం. విశేషం ఏమిటంటే ఈ వ్యక్తి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కాకపోవడం తో బతుకుదెరువు కోసమే వచ్చి ఇలా అవ్వడంతో యాజమాన్యమే ఉచితంగా ఈ శస్త్ర చికిత్స అందించారు. పూర్తి వివరాలలోకి వెళ్లితే అస్సాం రాష్ట్రానికి చెందిన ఒక యువకుడు షాహీరోల్ ఇస్లాం అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండల కేంద్రంలో ఒక కట్టేకోత మిషన్ సంబందించిన పనిలో రోజువారీ పనులలో భాగంగా పని చేస్తున్న క్రమంలో రంపం చెయ్యికి తగిలి చెయ్యి రెండు భాగాలుగా అయింది. ఆ వ్యక్తిని వెంటనే నాగోల్ అల్కాపురి లో ఉన్న పవన్ సాయి హాస్పటల్ కి తరలించారు. చోరువ తీసుకుని హాస్పటల్ ఎండీ. డాక్టర్ శశిధర్ ముగ్గురు డాక్టర్లు 8గంటల పాటు చేశారు. ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్యం అందించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ శస్త్ర చికిత్సలు విజయవంతం అవ్వడం కష్టపడినా కొద్ది మందికి మాత్రమే ఈ ఆపరేషన్ లో పాల్గొన్న డాక్టర్ల కు, వెంటనే ఆ హాస్పటల్ యాజమాన్యం అలెటీ శ్రీనివాస్ గౌడ్, రాజ్ కిరణ్, శ్రమించి ఆపరేషన్ ను విజయవంతం నిలకడగా ఉన్నట్టు సమాచారం గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి అరుదైన సంతోషంగా ఉన్నదని, ఎంత విజయవంతంఅవుతాయని తెలిపారు. టెక్నీషియన్‌లకి, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.



ఆపరేషన్ అనంతరం



వైద్యం చేస్తున్న దృశ్యం

## ఇలాంటి వైద్యంతో ప్రజల గుండెల్లో నిలిచారు

పవన్ సాయి హాస్పటల్ ఎండీ, యాజమాన్యం ఇలాంటి అరుదైన చికిత్స చేసి ప్రజల ప్రాణాలకి అండగా ఉంటున్నందుకు ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకున్నారనీ వ్యాపార వేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ ప్రశంసించారు. ప్రజలు చాలా మంది ఎన్నో రకాల ప్రమాదాలకు గురై, డబ్బులు లేకపోతే కూడా వెనుకకి పంపకుండా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి ఉచిత వైద్యం అందజేయడం సంతోషకరమైన విషయం అని కొనియాడారు. ఇలాంటి ఘటనలు గౌడ కులస్తుల ఎంతో మంది తాడి చెట్టు మీద నుండి కింద పడి చావు బతుకుల మధ్య కొట్టుకుంటున్న వారికి కూడా ఇలా సహాయ సహకారాలు అందజేయాలని కోరుతూ అభినందించారు.



వ్యాపారవేత్త కునూరు సాయికుమార్ గౌడ్

# లూయిస్ ఆదర్శ పాఠశాలలో లూయి బ్రెయిలీ 215వ జయంతి ఉత్సవాలు

వరంగల్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): వరంగల్ లోని ఆటోనగర్ కొత్తవాడలో గల లూయిస్ ఆదర్శ అందులో పాఠశాలలో లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల కరస్పాండెంట్ నలివెల కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా నేరెళ్ల వేణుమాధవ్ సతీమణి నేరెళ్ల శోభమ్మ మరియు సిడబ్ల్యూసి మాజీ చైర్మన్ అనిత రెడ్డి మరియు 23వ డివిజన్ కార్పొరేటర్ ఆడెపు శ్రీనివాస్ లు మరియు జెరం ఫాథర్ విశిష్ఠ అతిదులుగా పాల్గొన్నారు. అంధులైన విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాకూడదని లూయిస్ బ్రెయిలీ అంధుల కోసం సులువైన పద్ధతిలో ఆరు చుక్కలతో బ్రెయిలీ లిపిని ఏర్పాటుచేసి విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడాలని నేరెళ్ల శోభమ్మ మాట్లాడారు. ఆదర్శ అందుల పాఠశాల వ్యవస్థాపకులు నలివేల కుమారస్వామి గారు స్వర్గస్తులైనప్పటికీ వారి ఆశయాలతో అందుల కోసం ఏర్పాటుచేసిన ఈ పాఠశాల నలివేల కళ్యాణి ప్రోద్బలంతో పాఠశాలను మరింతగా అనేక మంది అందులకు అందించే దిశగా ముందుకు వెళుతుందన్నారు. అలాగే విద్యార్థుల ప్రతిభను గురించి




అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ మరియు స్మైలీ ఫౌండేషన్ సభ్యులు మణికంఠ యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యులు రాజ్ కుమార్ సోషల్ వర్కర్ పరమేష్ మరియు, మల్లికాంబ మనోవికాస కేంద్రం సభ్యులు, పాఠశాల యాజమాన్యం మణికంఠ, మానస,హైమావతి నరేందర్ లు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులను అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



పెబ్బేరు, జనవరి 04(తీన్మార్ న్యూస్): ప్రజా పాలనలో భాగంగా గుమ్మడం గ్రామానికి వచ్చిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గాండ్ల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో ఆరుగురు పారిశుధ్య కార్మికులకు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా 10 లక్షల రూపాయల బీమా పాలసీ ఎమ్మెల్యే మెగా రెడ్డి చేతుల మీదుగా ఇప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రజల కోసం పోస్ట్ ఆఫీస్ వివిధ రకాల పథకాలను అమలుపరుస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ ఇవ్వటంలో సహకరించిన గాండ్ల శ్రీనివాస్ కు సభాముఖంగా ఎమ్మెల్యే అభినందించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు పోస్ట్ ఆఫీస్ సేవలను పథకాలను వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

# సర్వోదయ మిత్రమండలితో ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటాం

**- సర్వోదయ వ్యవస్థాపక సభ్యులు డా, దాస్యం అభినవ్ భాస్కర్**



శాయంపేట్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): గత నెల డిసెంబర్ 18న పలు ప్రభుత్వ పాఠశాలల్లో 9,10వ తరగతి విద్యార్థులకు భౌతిక, రసాయన, గణితం, ఏరోస్పేస్ అంశాలలో ప్రతిభా పరీక్షను 600మంది విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి పాఠశాల నుండి మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన వారికి నగదు పురస్కారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపక సభ్యులు, దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ డా, దాస్యం అభినవ్ భాస్కర్ హాజరై ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, శాయంపేట్ ఇంచార్జి హెడ్ మాస్టర్ దేవమని లతో కలిసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బలమైమ



భవిష్యత్తుకు పునాది పాఠశాల కాబట్టి ఈ స్థాయిలో మీరు ఇంత గొప్పగా మేము నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో అన్ని ప్రాంతాల్లో కంటే మన హనుమకొండ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చడం ఈ కార్యక్రమం నిర్వహించినందుకు మాకు గర్వంగా ఉందని ఆయన అన్నారు. అలాగే ప్రతిభా పరీక్షలో పాల్గొన్న, గెలుపొందిన విద్యార్థులకు తన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు చాలా ఉపయుక్తమైన అంశాలతో కూడిన పరీక్షను తమ విద్యార్థులకు నిర్వహించినందుకు సర్వోదయ టీంను వారు ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్.ఎం దేవమణి, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, రాజిరెడ్డి, సదానందం, సర్వోదయ బాధ్యులు పిన్నింటి విజయ్ కుమార్, మోడెం రాజేష్, మద్దెల కార్తిక్, చుంచు కార్తికేయ, శివ, యువత కొల్లూరి ఆదిత్య, అభిలాష్, బయ్యు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కొండల్ రెడ్డి ను కలిసి శుభాకాంక్షలు



యాదగిరిగుట్ట, జనవరి 04(తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డిని గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తిరుమల తిరుపతి శేష వస్త్రము,అభిషేకం లడ్డు యాదగిరిగుట్టకు చెందిన కోనాపురం రాజు అందజేశారు. త్వరలోనే యాదగిరిగుట్టకు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటానని ఏనుముల కొండల్ రెడ్డితో అన్నారు. ఈ కార్యక్రమంలో కోనాపురం రాజు, వి.మహేందర్ చారి, గొంగిడి హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

# పెండింగ్లో ఉన్న హాస్టల్స్ మెస్ బిల్లులను విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్**



హనుమకొండ, జనవరి 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి హాస్టల్స్ విద్యార్థుల మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, హాస్టల్స్ లలోగత ఐదు నెలల నుండి 5,485 కోట్ల రూపాయలు మెస్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు విద్యార్థులు చాలిచాలని సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెల్ఫేరు హాస్టల్స్ కు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ జస్వంత్ కళ్యాణ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల గడువు జనవరి 30 వరకు పొడిగించాలి

**- ఆరు గ్యారెంటీలను త్వరితగతిన అమలు చేయాలి**

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కండగట్ల అనంత ప్రకాష్ విజ్ఞప్తి**



పాలకవీడు, జనవరి 04(తీన్మార్ న్యూస్): ప్రజాపాలన చివరి గడువు ఈ నెల 6 వరకు విధించాలని దానిని ఈ నెల 30 వరకు పొడిగించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కండగట్ల అనంత ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా సకల జనుల సమ్మె నిర్వహించి అప్పటి ప్రభుత్వం వాటిని అటకెక్కిచ్చిందని అలా కాకుండా ప్రజా ఆమోదంతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తు లను పరిశీలించి ఐదు పథకాల అర్హులను గుర్తించి త్వరితగతన అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని ఎన్నికల ముందే ఈ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టి అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా రేషన్ కార్డు లేని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి విచార సమయంలో రేషన్ కార్డు లేని వారి నుండి ఆదాయ ధ్రువీకరణ పత్రం ద్వారా పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలా చేయనీయెడల రేషన్ కార్డు లేని వారు కార్డులు జారీ చేసేంత వరకు ఈ పథకాలు వారికి అందవని కావున ఆదాయ ధ్రువీకరణ పత్రం ద్వారా వాటిని అమలు చేయాలని కోరారు. తెల్ల రేషన్ కార్డు పొందటానికి కావలసిన సంవత్సరా ఆదాయాన్ని రెండున్నర లక్షల వరకు పెంచి వాటి లోపు ఉన్నవారికి పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టిష్, సిపిఎం మండల నాయకులు ఎర్రడ్ల మల్లారెడ్డి, ఆర్లపూడి వీరభద్రం, దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిన్నది కక్కిస్తాం అవినీతిపరుల తాటతీస్తాం

**- వనపర్తిఎమ్మెల్యే మెఘా రెడ్డి**



పెబ్బేరు, జనవరి 04(తీన్మార్ న్యూస్): ప్రజల సేవకుడిగా ఒక బిడ్డగా ప్రజలకు సేవ చేస్తానని గుమ్మడం గ్రామంలోని ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించడానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజలకు ప్రమాణం చేశారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే రెండు పథకాలను అమలుపరచామని, మిగిలిన నాలుగు పథకాలను కూడా 100 రోజుల లోపు అమలుపరిచి ఇచ్చిన నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే ప్రజల ఉద్దేశించి హామీ ఇచ్చారు. గత పాలనలో పాలకుల అవినీతి ఆక్రమణలు, భూకబ్జాలు, అక్రమంగా సంపాదించిన వారి నుండి తిన్నదంతా కక్కిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. త్వరలో శ్రీశైలం నీటింపు నిర్వాసితులకు కూడా ఉద్యోగాలు ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు. గ్రామానికి రెండు మూడు రోజుల బస్సు సౌకర్యం, ఇల్లు లేని వారికి గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఈఈ మెగా రెడ్డి, సర్పంచ్ సువర్ణ, ప్రజా జేఏసీ కన్వీనర్ గాండ్ల శ్రీనివాస్, అక్కి శ్రీనివాస్ గౌడ్, విజయవర్ధన్ రెడ్డి, జిల్లెల్ల వెంకట రామిరెడ్డి, కావలి కురుమయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలి

**- వెంకటేష్ గౌడ్ డిమాండ్**



తుర్కపల్లి, జనవరి 04(తీన్మార్ న్యూస్): మండలంలోని వీరారెడ్డిపల్లి,కొనాపూర్, ఇబ్రహీపూర్, దత్తాయపల్లి, వేల్పుపల్లి గ్రామాల గుండా అక్రమంగా నడుస్తున్న మట్టి మాఫియా పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అక్రమంగా ఓవర్ లోడ్ లతో వెళుతున్న టిప్పర్ వాహనాలను గ్రామస్తులతో కలిసి గురువారం దత్తాయపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట నిలుపుదల చేసి పోలీసులకు సమాచారం అందించారు. సందర్భంగా గ్రామ స్తులతో కలిసి ఆయన మాట్లాడుతూ భారీ వాహనాలు అక్రమంగా మట్టి ఓవర్ లోడ్ లతో వెళుతుండడంతో రోడ్డు పూర్తిగా ధ్వసం అయినట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలోని ప్రజలకు మంచినీటిని అందించే నీటి పైపులు కూడా ఎక్కడి కక్కడ పిగిలి నీరు రాక వారం రోజులు అవుతుందని ఆగ్రహించారు. ఈ దారి గుండా పాఠశాల కు వెళ్ళే విద్యార్థులు టిప్పర్ వాహనాలకు భయాందోళనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైన సంబంధిత అధికారులు బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యులు గిద్దే కరుణాకర్, ఉప సర్పంచ్ గొప్ప సిద్ధారెడ్డి, వార్డు సభ్యులు జేరిపోతుల చంద్రయ్య, నాయకులు, గ్రామస్థులు, యువకులు దానబోయిన మల్లేశం, జేరి పోతుల కరుణాకర్, నల్ల శ్రీ రాములు, సత్తయ్య, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కేంద్రంలో జనరల్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్**





ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 04(తీన్మార్ న్యూస్): ఖమ్మం జిల్లా కేంద్రంలో జనరల్ యూనివర్సిటీ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యదర్శివర్గం సమావేశంలో పాల్గొన్న నాగరాజు ఖమ్మం జిల్లాలో అనేక సంవత్సరాలు నుండి విద్యార్థులు యూనివర్శిటీ కోసం ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఖమ్మం కేంద్రంలో యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని చేర్చిందని తక్షణమే యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా పూర్వ అధ్యక్షుడు బొంతు రాంబాబు మాట్లడుతూ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో యూనివర్శిటీలు ఉన్నాయని ఖమ్మం జిల్లా మాత్రమే ఏర్పాటు చేయలేదని అన్నారు. 2008లోనే నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని ఖమ్మంలో ప్రకటించి, విస్మరించిన విషయం గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ లలో ఉన్న జనరల్ హాస్టల్లలో మరియు గురుకులాలలో మెస్ బిల్లులు గత ఆరు నెలల నుండి 5845 కోట్లు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలని కోరారు. మెస్ బిల్లులు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులకు హాస్టల్లో సరైన భోజన సౌకర్యాలను కల్పించడం లేదని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజు, పర్వీన్, సహాయ కార్యదర్శులు బెజవాడ సాయిశేషు, డి.వెంకటేష్ , సంగీత, పాల్గొన్నారు.

# రామన్నపేట ఎంపీపీ జ్యోతి పై అవిశ్వాసం


**- తీర్మాణం చేసి ఆర్డిఓకు దరఖాస్తు**

**- ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందన్న ఆరోపణ కారణం**





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 04 (తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కన్నెబోయిన జ్యోతి పై అవిశ్వాసం ప్రకటిస్తూ పది మంది ఎంపీటీసీ లు గురువారం చౌటుప్పల్ ఆర్డీవోకు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు మాట్లాడుతూ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీల యొక్క అభిప్రాయాలను పరిగణ లోనికి తీసుకోకుండా, అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధుల దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతూ, ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, మండల పరిషత్ తీర్మానాలకు వ్యతిరేకంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. అందువలన మేము పది మంది ఎంపీటీసీ లు రామన్నపేట మండల కేంద్రంలో సమావేశమై ఆమెపై అవిశ్వాసము ప్రకటిస్తూ మద్దతు ఉపసంహరించుకుంటున్నామని వారు తెలిపారు. తక్షణమే ఆమెను మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి నుండి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు.



FORM - II

To,
The Revenue Divisional Officer,
Choutuppal Division,
Yadadri Bhuvanagiri District-508 252.

Sir,

We, the undersigned members of Mandal Parishad Ramannapet Mandal, Yadadri Bhuvanagiri District hereby give notice of our intention as required by Sub-Section (1) of Section 263 of the Telangana Panchayath Raj Act 2018 (Act No.5 of 2018) make a motion expressing want of confidence in SMT.KANNEBOINA JYOTHI, President of Mandal Parishad at a meeting to be specially convened for the purpose.

A copy of the motion proposed to be made is enclosed.

Signed at Revenue Divisional Office (RDO), Choutuppal, Yadadri Bhongir District, On 04th January, 2024.

01) PUSA BALAMANI : 7993151738
02) ERROLLA LAXMAMMA :
03) BADUGU RAMESH BABU : 9908205106
04) VANAM HARSHINI : 8897211183
05) THIMMAPURAM MAHENDER REDDY: 9866091199
06) NAGATI UPENDAR : 9603493478
07) ANUGU PUSHPAMMA : 9177030853
08) REHAN MAHAMMAD : 8897107005
09) MADURI JYOTHI : 7893148407
10) GOGU PADMA : 9885547720

Delivered in person by Sarvasri (Name of two members)

| NAME | SIGNATURE: |
| --- | --- |
| 01) NAGATI UPENDAR : | (9603493478) |
| 02) THIMMAPURAM MAHENDER REDDY: | (9866091199) |

4/1/2024
Revenue Divisional Officer, Choutuppal
Yadadri Bhuvanagiri District



అవిశ్వాసం ప్రకటించిన ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పూస బాలమణి, బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, ఏనుగు పుష్పమ్మ, గోగు పద్మ, హర్షిని తదితరులున్నారు.

# క్రీడాకారిణికి ఎమ్మెల్యే సన్మానం



పెబ్బేరు, జనవరి 04(తీన్మార్ న్యూస్): ఉమ్మడి పెబ్బేరు మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన కొండయ్య భాగ్యమ్మల కూతురు నందిని కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. డిసెంబర్ 23వ తేదీన బిజినపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన అండర్ 17 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలోక ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. నందిని విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండలం, గుమ్మడం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై వస్తు మార్గమధ్యలోని మాంటిస్సోరి పాఠశాల వద్దకు చేరుకొని క్రీడాకారిణిని సన్మానించారు. మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించి చదువుతోపాటు క్రీడలపై కూడా శ్రద్ధ వహించిన పదవ తరగతి చదివే విద్యార్థిని నందినిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినికి శాలువా పూలమాలలతో సత్కరించారు. క్రీడాకారిణికి ఉత్తమ శిక్షణ ఇచ్చిన పిఈటి మహేష్ యాదవ్ ను సైతం ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్ వెంకటరమణ, వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయుల ఫెడరేషన్ 2024 సం"క్యాలెండర్ ఆవిష్కరణ



గరిడేపల్లి, జనవరి 04(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2024 కాలమానిని మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్, మండల నోడల్ అధికారి నట్టే శ్రీనివాస్, కాంప్లెక్స్ నోడల్ అధికారి ముప్పాళ్ళ సువర్ణ లు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి రణబోతు రవీందర్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన తిరుమలగిరి మండలంలోని బాలాజీ గార్డెన్ లో సంఘం జిల్లా విస్తృత సమావేశాలు జరుగుతాయని ఇట్టి కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారనీ, ఈ సమావేశాలకు సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు త్వరగా నిర్వహించాలని, 317 ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రణబోతు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలక సైదిరెడ్డి, సీనియర్ నాయకులు వంగాల వెంకట్ రెడ్డి, రావుల రాంబాబు, కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రమౌళి, నాగమణి, కోటేశ్వర రావు, గుర్వా రెడ్డి, సులువ శ్రీను, కస్తాల నాగలక్ష్మి, దీప్తి, జ్యోతి, స్వాతి, నజీమ, ఉమ, సునీత, శేఖర్ రెడ్డి, పద్మావతి, మానస తదితరులు పాల్గొన్నారు.

# డా.సూర్యనారాయణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- తెలిపిన ట్రస్మ జిల్లా అధ్యక్షులు జలంధర్ రెడ్డి**



భువనగిరి, జనవరి 04(తీన్మార్ న్యూస్): పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి కార్యాలానికి వెళ్లి పూలమాలవేసి, శాలువాక సత్కరించి, కేక్ కట్ చేసి ట్రస్మ జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సింగన బోయిన మల్లేశం, పగిడాల పురేందర్ రెడ్డి, ఆకుల సుధాకర్, దొమ్మాటి సత్యనారాయణ, మణిపాల్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

# కుర్రారంలో ప్రజాపాలన అభయ హస్తం పై గ్రామ సభ

**– దరఖాస్తులు స్వీకరించిన అధికారులు**





రాజపేట, జనవరి 04(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం గ్రామంలో గురువారం అధికారులు ప్రజాపాలన అభయాసంపై గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జూకంటి మమతా బాలస్వామి, ఉప సర్పంచ్ భూతుక్కార్ నరసింహ రెడ్డి, మండల్ స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, ఎంపీఓ దినకర్, ఏవో మాధవి, ఎస్సై సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ నాయక్, పలు గ్రామాల కార్యదర్శులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పోలీస్ సిబ్బంది, గ్రామ వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 'రక్తం అమ్మకానికి కాదు'.. ప్రాసెసింగ్ ఫీజు మాత్రమే వసూలు చేయాలి!



దిల్లీ: అత్యవసర సమయాల్లో రోగులకు కావాల్సిన 'రక్తం' విషయంలో బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు అధిక రుసుం వసూలు చేస్తున్నాయనే ఆరోపణలున్నాయి. ఇటువంటి చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రక్తానికి వసూలు చేస్తున్న అన్ని రకాల ఫీజులను తీసేయాలని నిర్ణయించినట్లు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. 'రక్తం అమ్మకానికి కాదు' అని ఈ నిర్ణయం తీసుకున్నామని.. ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకులు కేవలం ప్రాసెసింగ్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని సూచించింది.

"రక్తానికి అధిక రుసుం అంశంపై గతేడాది సెప్టెంబరులో నిర్వహించిన డ్రగ్స్ కన్సల్టేటివ్ కమిటీ 62వ సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో చర్చలు జరిపారు.

'రక్తం అమ్మకానికి కాదు' అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. దాన్ని సరఫరా మాత్రమే చేయాలని నిర్ణయించారు. బ్లడ్ బ్యాంకులు కేవలం ప్రాసెసింగ్ రుసుం వసూలు చేయాలని సిఫార్సు చేశారు' అని డిసెంబర్ 26నాటి లేఖలో డీసీజీఐ పేర్కొంది. ఇదే విషయాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఔషధ నియంత్రణ విభాగాలకు తెలియజేసినట్లు తెలిపింది. తాజా మార్గదర్శకాల ప్రకారం రక్తం లేదా రక్తం విభాగాలకు (ప్లాస్మా, తెల్లరక్తకణాలు వంటివి) రూ. 250 నుంచి రూ. 1550 వరకు మాత్రమే వసూలు చేయాలి. ఈ నిబంధనలకు కట్టుబడి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల ఔషధ నియంత్రణ అధికారులకు డీసీజీఐ సూచించింది. కొన్ని ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకులు అధిక రుసుం వసూలు చేస్తున్నాయనే విమర్శలున్నాయి. రక్తదానం చేయని పక్షంలో ఒక్కో యూనిట్‌కు రూ. 3000 నుంచి రూ. 8వేల వరకు వసూలు చేస్తున్నట్లు అధికారిక వర్గాల సమాచారం. రక్తం కొరత, అరుదైన గ్రూపు అవసరమైన సమయంలో ఈ ధర మరింత ఎక్కువ ఉంటోంది.

# భవిష్యత్ బీఆర్ఎస్ దే

**– పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి**

**– మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**





అశ్వారావుపేట: అలవికాని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం డొల్లతనం ప్రస్తుతం వారు నిర్వహించే ప్రజాపాలన గ్రామసభల్లో నే తేటతెల్లం అవుతుందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల జయాపజయాలు పై సమీక్షించేందుకు స్థానిక సత్య సాయి కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో గెలుపోటములు సహజం అని, ప్రజా తీర్పును గౌరవించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.ప్రభుత్వం ఏదైనా ప్రజలకు మంచి చేస్తే ఆహ్వానించాలి అని, అదే క్రమంలో ప్రజలకు అన్యాయం జరిగితే ప్రతిపక్షంగా ప్రతిఘటించడం అనివార్యం అని తెలిపారు.

ముందుగా పార్లమెంట్ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతీ ఒక్కరు గతంలో మనం చేసిన అభివృద్ధిని తెలుపుతూ, అధికార పక్షం అమలు చేసే పథకాలను ప్రజలకు అందేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యు.ఎస్ ప్రకాశ్ రావు,ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణి, గుర్రాల చెరువు, మల్లాయిగూడెం, ఊట్లపల్లి, వేదాంతపురం సర్పంచ్ లు దుర్గయ్య, రాజశేఖర్, జ్యోత్స్న భాయి, శివశంకర్ ప్రసాద్, సోయగం వీరభద్రం, వగ్గెల పూజ, కాసాని చంద్రమోహన్, సంక ప్రసాద్ రావు, తాడేపల్లి రవి, మందపాటి రాజమోహన్ రెడ్డి, చందా లక్ష్మి నర్సయ్య, చిన్నం శెట్టి వెంకట నరసింహం, గుడవర్తి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# చేతికొచ్చిందేం లేదు.. చేయూత ఇవ్వండి



అనంతపురం:మా జీవితంలోనే ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులు చూడలేదు. విత్తనం నాటిన నుంచి వర్షం జాడేలేదు. మొక్కల్లో పూత, కాయ కూడా రాకుండా పంటలు నిలువునా ఎండిపోయాయి. రైతాంగాన్ని బతికించండయ్యా అంటూ కేంద్ర కరవు బృందం ఎదుట రైతులు ఏకరవు పెట్టారు. అనంతపురం గ్రామీణం కందుకూరుకు చెందిన రైతు నారాయణప్ప ఎండిపోయిన కంది పంట పొలాన్ని సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి పంకజ్ యాదవ్, ఇతర సభ్యులు పరిశీలించారు. పంట సాగుపై రైతులతో ఆరా తీశారు. ఎకరాకు రూ. 15 వేల వరకు పెట్టుబడి పెట్టి, పూర్తిగా నష్టపోయామని నారాయణప్ప కరవు బృందం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడే రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఖరీఫ్‌లో ఐదెకరాల్లో రూ. 1.08 లక్షలు పెట్టుబడి పెట్టి వేరుసెనగ సాగు చేస్తే రూ. 20 వేలు చేతికొచ్చింది. రూ. 88 వేలు నష్టపోయా. హెక్టారుకు రూ. 17 వేలు పరిహారం ఇస్తామంటున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులన్నీ ప్రభుత్వం అందించి ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. చియ్యేడు రైతు త్రిలోక్‌నాయుడు మాట్లాడుతూ.. 'పదెకరాల్లో కంది సాగు చేస్తున్నా. వర్షం లేక నష్టపోయా. ఎరువు, పురుగు మందులతో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. పండించిన పంటకు మార్కెటింగ్ సౌకర్యం లేదు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాలువ తవ్వారు. చెరువులకు నీరివ్వలేదు. గ్రామాల్లో తాగునీటికి కష్టంగా ఉంది. పశుగ్రాసం లేక పాల దిగుబడి తగ్గిపోయింది.చేస్తే రూ. 20 వేలు చేతికొచ్చింది. రూ. 88 వేలు నష్టపోయా. హెక్టారుకు రూ. 17 వేలు పరిహారం ఇస్తామంటున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులన్నీ ప్రభుత్వం అందించి ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. చియ్యేడు రైతు త్రిలోక్‌నాయుడు మాట్లాడుతూ.. 'పదెకరాల్లో కంది సాగు చేస్తున్నా. వర్షం లేక నష్టపోయా. పంట సాగుకు బంగారం బ్యాంకుల్లో తాకట్టు పెట్టా' అంటూ వివరించారు. బృందం సభ్యులతో పాటు డీఏవో ఉమా మహేశ్వరమ్మ, డీడీహెచ్ రఘునాథరెడ్డి, ఏపీఎంఐపీడీ ఫిరోజ్, ఏడీఏ రవి, తహసీల్దారు విజయలక్ష్మి, ఏవో సాయిలక్ష్మి పాల్గొన్నారు.రెవెన్యూ భవన్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చేస్తే రూ. 20 వేలు చేతికొచ్చింది. రూ. 88 వేలు నష్టపోయా. హెక్టారుకు రూ. 17 వేలు పరిహారం ఇస్తామంటున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులన్నీ ప్రభుత్వం అందించి ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. చియ్యేడు రైతు త్రిలోక్‌నాయుడు మాట్లాడుతూ.. 'పదెకరాల్లో కంది సాగు చేస్తున్నా. వర్షం లేక నష్టపోయా.ఈ సందర్భంగా సత్వరం రూ. 329.82 కోట్లు కరవు సాయం అందించాలని కలెక్టర్ గౌతమి కోరారు. తొలుత శాఖల వారీగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఆ తర్వాత నష్టాలు, సాయంపై కంప్యూటర్ స్లైడ్స్ ద్వారా అధికారులు బృందానికి వివరించారు. 16 రకాల పంటలు సాగు చేశారని, మొత్తం 63 శాతం సాగు నమోదైందన్నారు. 2,35,408 రైతులకు సంబంధించి 2,12,025 హెక్టార్లలో పంటలు నష్టపోయారని తెలిపారు. ఒక్క వ్యవసాయ, ఉద్యానం కింద రూ. 20.18 కోట్లు సాయం చేయాలని అభ్యర్థించారు. పశు సంవర్ధక శాఖకు రూ. 1.74కోట్లు, గ్రామీణ నీటి సరఫరా కోసం రూ. 7.04 కోట్లు, పట్టణ నీటికి రూ. 2.72 కోట్లు, ఉపాధి పథకం కింద రూ. 116.52 కోట్లు ఇవ్వాలని కోరారు.

# అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి




**– సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు**

ఆలేరు, జనవరి 04(తీన్మార్ న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు అన్నారు. గురువారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనురాధ, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీవో సలీం, పంచాయతీ కార్యదర్శులు రాహుల్ రెడ్డి, మహేందర్, కనకరాజు, శ్రీకాంత్ రెడ్డి, ఇందిరా, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాకకు చేరుకున్న అయోధ్య అక్షింతలు



ఆలేరు, జనవరి 04(తీన్మార్ న్యూస్): అయోధ్య శ్రీరామచంద్రుడి విగ్రహ పూన ప్రతిష్టాపనలో భాగంగా శ్రీరాముడి అక్షంతలు గురువారం మండలంలోని కొలనుపాక గ్రామానికి చేరుకోగా ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు భోగ శ్రీనివాస్, అంకిరెడ్డి శ్రీను, ములుగు రాజు, మాసాపేట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**– టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలి**

**– జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**



మెదక్: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని గీతా జూనియర్ కాలేజీలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పి సుభాష్ చంద్రబోస్, సీఐ సురేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో సైబర్ జాగరూకత దివాస్ సందర్భంగా సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ సాధారణంగా ప్రజలు ఆశ, భయం వల్ల సైబర్ నేరాలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే సైబర్ నేరాలు అనగా ఏమిటి? సైబర్ నేరాల రకాలు, సైబర్ నేరాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో భాగంగా ఫేక్ బ్యాంక్ కాల్ ఫ్రాడ్స్, డెబిట్, క్రెడిట్ కార్డ్స్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్, లోన్ ఆప్, కొరియర్, ఉమెన్ డీపీ, చెంజింగ్ ఫ్రాడ్స్‌ల గురించి వివరంగా విద్యార్థులకు తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారన్నారు. సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్‌ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయన్నారు. సెల్‌ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్థుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారన్నారు. సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కలిగి ఉంటే వాటి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించవచ్చున్నారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ (1930)కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం కళాశాల యాజమాన్యం పోలీస్ అధికారులను శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన గీతా కళాశాలకు చెందిన విద్యార్థిని స్ఫూర్తి తండ్రి నాగేశ్వర్‌ను శాలువాతో సత్కరించి చిరు కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సతీశ్, గీతా కళాశాల కరెస్పాండెంట్ ప్రసాద్ రావ్, ప్రిన్సిపల్ సాయిరాం, సెక్టోరల్ ఆఫీసర్ సతీష్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఆద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ




**– ఇంచార్జ్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎండి ఖాదర్**


ఆలేరు, జనవరి 04(తీన్మార్ న్యూస్): తెలంగాణ పెన్షనర్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మరియు డైరీలను ఇంచార్జ్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎండి ఖాదర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టిఓ కార్యాలయ సిబ్బందికి నూతన సంవత్సర, డైరీ క్యాలెండర్ ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి రాజయ్య, వి.యాదగిరి, జీ లక్ష్మీనారాయణ, బుగ్గయ్య, సుబ్రహ్మణ్య శర్మ, సత్తయ్య, ఆనందం, క్రిస్టఫర్, కార్యాలయ సిబ్బంది, సర్వేస్ గురునాథ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నేత చెబితేనే నిత్యావసరాలు



సూళ్లూరుపేట: వారందరూ మూడు రోజులపాటు నీటిలోనే ఉన్నారు.. ఇళ్ల ముందు సైతం మోకాటి లోతు వరకు నీరు చేరింది. ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకపోయారు. ఆ సమయంలో వారిని ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా పలకరించిన దాఖలాలు లేవు. ఆ తర్వాత కూడా వారు ప్రభుత్వ సాయానికి దూరమయ్యారు. నిత్యావసరాలకు అనర్హులయ్యారు. అదే పట్టణంలో భవంతుల్లో ఉండి.. ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనని, అధికార పార్టీ నేతలు, వాలంటీరు సిఫార్సు ఉన్నవారందరూ అర్హులయ్యారు. ఇది మన పాలకుల లెక్క. దానినే అర్హత ప్రమాణంగా చూపుతూ స్థానిక అధికారులు నిత్యావసరాలు పంపిణీ చేశారు. జిల్లా ప్రజలను మిగ్‌జాం తుపాను నాలుగు రోజులపాటు గడగడలాడించింది. ఇది గూడూరు, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్లలోని తీర ప్రాంతంలో మరింతగా పంజా విసిరింది. ఆ ప్రాంత వాసులందరూ అతలాకుతలమయ్యారు. పూర్తిగా జనజీవనం స్తంభించింది. తీర ప్రాంతాల్లోని వారి ఇళ్ల చుట్టూ నీరు చేరింది.గత మంగళ, బుధవారాల్లో కొన్ని ప్రాంతాలు నీటిలోనే ఉన్నాయి. గురువారం నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. ఆ తర్వాత రోజు నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లోని వారిని ఇళ్లకు పంపుతూ రూ.వెయ్యి నుంచి రూ. 2,500 చొప్పున ఆర్థికసాయం అందించారు. ఆ తర్వాత ఇళ్లలో నీరు చేరిన వారందరికీ నిత్యావసరాలు ఇవ్వాలని ప్రభుత్వం తలచింది. ఆ మేరకు 25 కిలోల బియ్యం, కిలో నూనె, కందిపప్పు పంపిణీ చేశారు. ఈ నిత్యావసరాల పంపిణీలో అక్రమాలు చోటుచేసుకున్నాయి. నిజమైన బాధితులను తప్పించారు. అనర్హులను సైతం బాధితులుగా చూపి, నిత్యావసరాలు అందించారు. పలుచోట్ల నేతల సిఫార్సు ఉన్న వారికి, వాలంటీర్ల పరపతి ఉన్నవారికి అందాయి. సూళ్లూరుపేటలోని కొన్ని ప్రాంతాల్లోకి కాళంగి వరద చేరింది. వరద ముంపు లేని ప్రాంతాల వారికి సైతం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇందులో పెద్ద భవంతుల్లోని వారూ ఉన్నారు. పురపాలిక పరిధిలో వట్రపాళెం,సాయినగర్, మహదేవయ్యనగర్, సూళ్లూరు, పరమేశ్వరినగర్, గణపతినగర్, బాపూజీ కాలనీలోకి వరద వచ్చింది. మొత్తం 11 వార్డు సచివాలయాల పరిధిలో 6,500 ఇళ్లలోకి నీరు చేరి నట్లు దస్త్రాల్లో నమోదు చేసి నిత్యావసరాలు అందించారు. ఇందులో అధికారపార్టీ నేతల సిఫార్సుతోపాటు వాలంటీర్ల పలుకుబడితో అనర్హులు అందుకున్నారు.

# ప్రాణాలు పోతున్నా సూచికలేవీ?



పుత్తూరు : పుత్తూరు మండలంలోని తడుకు నుంచి పరమేశ్వరమంగళం వరకు గత రెండు నెలల్లో జరిగిన ప్రమాదాల్లో 15 మంది మృత్యువాత పడ్డారు. పలువురు క్షతగాత్రులయ్యారు. ఈ ప్రమా దాలు ఆయా కుటుంబాల్లో శోకం మిగుల్చు తున్నాయి. పుత్తూరు బైపాస్ రోడ్డులోని కొండల చెరువు, పిళ్లారిపట్టు క్రాస్ రోడ్డు వద్ద నిత్యం ప్రమా దాలు జరుగుతున్నాయి. మండలంలోని తొరూరుకు చెందిన మాజీ సర్పంచి కృష్ణయ్య గ్రామం నుంచి భార్య నందకుమారితో కలిసి పుత్తూరుకు వస్తుండగా కొండ చెరువు వద్ద వాహనం ఢీకొనడంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు. నిత్యం ఇలా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వీటి నివారణకు పోలీసు యంత్రాంగం గాని, జాతీయ రహదారుల అభివృద్ధి అధికారులు గానీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఈనెల 2వ తేదీన పుత్తూరు పట్టణ సమీపంలోని ఈశలాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్రాహ్మణతాంగాల్‌కు చెందిన గణపతి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. పెళ్లీడుకొచ్చిన కుమారుడు మృత్యువాత పడడంతో ఆ కుటుంబం రోదనలు మిన్నంటాయి. తడుకు వద్ద జరిగిన ప్రమాదంలో ఓ రైల్వే గుత్తేదారుల వద్ద పని చేస్తున్న కూలీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జమ్మలమడుగు నుంచి తమిళనాడులోని పళ్లిపట్టుకు సిమెంటు లోడు దించి వెనుదిరిగి వెళ్తూ కేఎం అగ్రహారం వద్ద లారీ నిలిపి దుకాణం లో సిగరెట్ తీసుకోవడానికి దిగిన లారీ డ్రైవర్ రౌతాయ్(44)ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృత్యువాత పడ్డారు. కుటుంబసభ్యుల మృత్యువాతతో ఆ కుటుంబాలు కకావికలం అవుతున్నాయి

# చలి.. గజగజ

- నడక, వాహనదారులకు తప్పని తిప్పలు
- 9 నుంచి 11 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత
- మందగించిన వ్యాపారాలు
- జాగ్రత్తగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



గజ్వేల్: చలి వణికిస్తోంది. ఉదయం, రాత్రి వేళల్లో ఇంటాబయట తిరగగానికి ఇబ్బందులు పడుతున్నారు. వేకువ జామున పొగమంచు తోడు కావడంతో చిరు వ్యాపారులు, వాహనవారులు అవస్థలు పడుతున్నారు. సిద్దిపేట జిల్లాలో గడిచిన వారం రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతూనే ఉన్నాయి. ప్రతిరోజు 11 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర మండలాల్లో ఉదయం 9 గంటల వరకు కూడా సూర్య రశ్మి బయటకు రావడం లేదు. పొగ మంచు కారణంగా వాహనదారులకు దారి కనిపించక ఇబ్బందులు పడ్డారు. పొగమంచు చలితో జిల్లాలో ప్రజలు ఇబ్బందులు, చిరు వ్యాపారులు, నడకదారులు, చలి తీవ్రతకు మరింత ఉష్ణోగ్రతలు పడిపోతాయని సంబంధిత శాఖ అధికారులు తెలుపుతున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గజ్వేల్, సిద్దిపేట, చేర్యాల, దుబ్బాక, హుస్నాబాద్ పాత తాలూక పరిధిలోని పల్లెల్లో పట్టణాల్లో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పరిపోతున్నాయి. ఉదయం 10 గంటల వరకు ఇళ్లలోనే గడుపుతున్నారు. చలికి భయవ దుతున్నారు. వృద్దులు పూర్తిగా ఇండ్లలోనే ఉంటున్నారు. చలి పెరగడంతో ఉన్ని దుస్తులకు గిరాకీ పెరిగింది. జిల్లా కేంద్రంతో పాటు గజ్వేల్, ప్రజ్ఞాపూర్, మున్సిపల్ కేంద్రాల్లో అమ్మకాలు పెరిగాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో చిరు వ్యాపారుల వెలవెలబోతున్నాయి. కూరగాయలు, పాల వ్యాపారులు ఉదయం చలి తీవ్రతలోనే ఇబ్బందులు పడుతూ వ్యాపారాలు చేస్తున్నారు. ఉదయం వేళల్లో రోజూ పొగమంచుకు ఇబ్బంది పడుతున్నారు.

**జర భద్రం**

చరి తీవ్రత నేపథ్యంలో ఆరోగ్యంపై జాగ్రతగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు కొవిడ్ కొత్త వేరియింట్ కేసులు కూడా మొదలైన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు భరించాలని సూచిస్తున్నారు. ఆస్తమా, ఇతర శ్వాసకోస సమస్యలున్నవారు అవస్థలు పడుతు న్నారు. చలి తీవ్రంగా ఉండటంతో వ్యాపారులు వణికిపోతున్నారు. దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తు న్నారు. గుండె జబ్బులు ఉన్నవారు. గుండె ఆపరేషన్ వేయిం చుకున్నవారు, నడకదారులు, వాకింగ్ చేయవద్దని వైద్యులు చెప్తున్నారు. చలిలో ఎక్కువగా తిరగడంతో రక్తనాళాలు సంకో వించి గుండెకు సంబంధించిన సమస్యలు వస్తాయని, బీపీ, షుగర్ ఉన్నవారు కూడా జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేస్తున్నారు. చర్మ వ్యాధులు, ఇతర సమస్యలకు సంబంధించి ఉన్నవారు జాగ్రత్త ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మన చుట్టుపక్కల ఉన్న వాతా వరణం వస్తువులు, తినే ఆహారంలో పడని పదార్థాలు కారణమవుతాయి. వంశ పారంపర్యంగా కూడా వస్తుంది. మానసిక ఒత్తిడి ఆందోళన, అదుర్తి, అశాంతి. అలసట, దిగులు తన వారికి దూరంగా ఉండటం అతిగా భయపడడం ఇవన్నీ కూడా కారణాలయ అవకాశాలు ఉన్నాయి.

**లక్షణాలు**

ఉబ్బసం ఆస్తమా ఉన్న వ్యక్తికీ శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది కష్టంగా ఉంటుంది. వణికిస్తున్న చలిలో శ్వాసకు సంబందించిన వ్యాధులతో బాధపడే వారు భాగ్రత్తగా ఉండే కాలిమిది శ్వాస పీల్చుకోవడం కష్టమువుతుంది. దగ్గు మొదలైతే రెట్టింపు ఆయాసం అవుతుంది. అస్తమా ఉన్నవారు మృత్యువాత పడుతున్నారు. ఊపిరితి త్తులోకి చేరిన గాలి బయటకు రావటానికి ఎక్కువ సమయం పడుతుంది. ఆ శ్వాస సరిగా అందగా రోగి విపరీతమైన బాధకు గురవుతాడు. బలవంతంగా గాలి పీల్చడంతో గొంతులో పిల్లికూతలు వంటి శబ్దాలు వస్తాయి. శ్వాసరాక పోవడానికి ఉబ్బసం, దమ్ముగా కూడా పిలుస్తారు. కొన్ని రకాల పదార్థాలు పరిస్థితులు పడకపోవడం అలర్జీ రావడం మానసిక ఒత్తిడి కూడా హస్తమాకు కారణం అవుతాయి. బసం వ్యాధికి మందులు బిల్లల రూపంలో నాలుక కింద ఉంచి కరిగించుకునే ప్రయత్నం చేయాలి. చలి మంచు త్రీవత రోజురోజుకు పెరుగుతున్నట్టు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. విశ్రాంతి గా పండుకోవాలి, ధైర్యంగా ఉండాలి ఎప్పటికప్పుడు డాక్టర్ సలహాలు పాటించాలని పలువురు సూచించుచున్నారు.

# ఈకేవైసి గడువు పొడిగింపు..?

- ఈ నెల ఆఖరు వరకు గడువు విధింపు
- నమోదు చేసుకోవాలంటున్న అధికారులు



మల్హర్ రావు: బోగస్ రేషన్ కార్డులు ఏరివేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన రేషన్ ఈకేవైసి నమోదు గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.గతేడాది సెప్టెంబర్ లోఈ ప్రక్రియ ప్రారంభం కాగ డిసెంబర్ 31 వరకు గడువు విధించారు. అయితే మండలంలో ఈ ప్రక్రియ కొనసాగింది.గడువు ముగిసినప్పటికి పూర్తిస్థాయిలో కార్డు దారుల ఈకేవైసి కాకపోవడంతో ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది.

**మండలంలో 78 శాతం పూర్తి**

%దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి ప్రభుత్వం చౌక ధర దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోంది. ఇందులో చాలామంది అనర్హులు ఉండడంతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లినవారు కూడా బియ్యం తీసుకుంటున్నట్లుగా కేంద్రం గుర్తించింది. దీనికి చెక్ పెట్టాలనే ఈకెవైసి ప్రక్రియ చేపడుతోంది. గతేడాది సెప్టెంబర్ లో ఈ ప్రక్రియ ప్రారంభించించారు. డీలర్ల ద్వారా కార్డుల్లోని సభ్యులందరు ఈకెవైసి వివరాలు నమోదు చేశారు. డిసెంబర్ 31 నాటికి గడువు ముగిసే నాటికి మండల వ్యాప్తంగా 78 శాతం మాత్రమే పూర్తియింది.

**అప్ డేషన్ లేకనే**

ఈకేవైసి ప్రక్రియ గడువులోగా రేషన్ కార్డుదారులు పూర్తి చేయలేకపోయారు. దీనికి కారణం లేకపోలేదు.చాలామందికి ఆధార్ కార్డు ఆప్ డెట్ లేకపోవడం వృద్ధులు, చిన్నారుల ఐరిష్ వివరాలు రాకపోవడంతో నెమ్మదిగా సాగింది. డీలర్ల వద్దకు వెళ్లిన కార్డుదారుల్లోని కొంతమంది సభ్యుల ఆధార్ అప్ డేట్ లేకపోవడంతో సమస్య తలెత్తింది. దీంతో వారికి ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని సూచించారు. అలాంటి వారంతా ఆధార్ కేంద్రాలకు వెళ్లడంతో అక్కడ బారులు తీరుతున్నారు. గమనించిన ప్రభుత్వం ఈకేవైసి పెంచాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ నెల 31 వరకు రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని సూచించింది. గడువులోగా వివరాలు సమర్పించకుంటే రేషన్ సరుకులు దూరమయ్యే పరిస్థితి ఉంది.

- రేషన్ దుకాణాలు. 19
- రేషన్ కార్డులు. 8.800
- కార్డుల్లో మొత్తం సభ్యులు. 12,345
- ఈకెవైసి పూర్తి చేసుకున్నారు. 9,897
- ఎంత శాతం ఈ కెవైసి అయింది..78

# మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

- పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి
- హుస్నాబాద్ ఏసిపి సతీష్



హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో గంజాయి, కొక్కెన్, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని హుస్నాబాద్ ఏసిపి సతీష్ అన్నారు. పెండింగ్ కేసులు, ముత్తు పదార్థాలపై బుధవారం హుస్నాబాద్ సర్కిల్ పోలీస్ అధికారులతో హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో గంజాయిని సమూలంగా అరికట్టాలని గంజాయి రహిత జిల్లాగా పోలీస్ అధికారు లు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. గంజాయి విక్రయించే ప్రదేశాలపై తాగే వ్యక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వరంగల్, కరీంనగర్, జిల్లాల బాడర్ ఉన్నందున తరచుగా వాహనాలు తనిఖీ నిర్వహించాలని ఆదేశించారు. గతంలో గంజారు తాగిన వ్యక్తులపై మరియు కేసులు నమోదైన నిందితుల కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో పోలీస్ కమిషనర్ విధించిన టార్గెట్‌ను అందరూ రీచ్ కావాలన్నారు. మాస్కులు లేకుండా బయట తిరిగే వ్యక్తులపై ఈ పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. నేరాల నివారణ గురించి తరచుగా బస్టాండ్ లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించాలని, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల పై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని సూచించారు. ప్రతి కేసులోనూ క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని అధికారులకు సూచించారు. మహిళల నుండి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డయల్ 100 కాల్ ఎప్పుడు వచ్చినా రాత్రి పగలు అనే సమయం చూడకుండా డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి మర్యాద పూర్వకంగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలోహుస్నాబాద్ సీఐ కిరణ్, సర్కిల్ ఎస్ఐలు మహేష్, వివేక్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ జుక్కల్ పోలీసన్న అంటున్న మండల వాసులు



జుక్కల్: శభాష్ పోలీసన్న అని జుక్కల్ మండల సరిహద్దు గ్రామాల ప్రజలు అంటున్నారు. మండలంలో జుక్కల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సత్యనారాయణ మనస్సు వెన్న లాంటిది. సమస్య కన్పిస్తే చాలు తన సమస్యగా చాలేంజ్ గా తీసుకోవడం తనకు తానే సాటీ, ఎంతటి పనిలో ఉన్న కంత సమయం ఉద్యోగంతో పాటు సమాజ సేవలో తానై తనవంతుగా పరిష్కరించడంలో దిట్ట. అయితే మండలంలోని మాదాపూర్ గ్రామ పీఆర్ రోడు కొన్నేండ్ల క్రితం వేసారు. ప్రస్తుతం రోడు పరిస్థితి అక్కడక్కడా అధ్వనంగా ఉంది. అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు ఇదేదారీ గుండా ప్రయాణిస్తుంటారు. మాదాపూర్ గ్రామం వద్ద లోలేవల్ కల్వర్టు ఎప్పుడో నిర్మించారు. వర్షంనీరు, గ్రామానికి చెందిన పంటపోలాల ఎక్కువైన నీరు బ్రిడ్జి పైనుండి ప్రవహిస్తుంది. అదే నీటీలో కొన్నేండ్ల నుండి పెద్ద గుంత ఏర్పడింది. ఎండ్లతరబడి గా ఉన్న పట్టించుకున్న నాథుడే లేడు. ఇప్పడికే ద్విచక్రవాహనదారులు, ఆటోలో గుంతఉందని గమనించక పలుప్రమాదాలు చోటు చేసుకున్నాయి.జుక్కల్ ఎస్సై సత్యనారాయణ శాఖపనుల పైన అదే దారీ గుండా వెల్తున్న క్రమంలో పలు మార్లు గుంత ఉండటంతో సమస్య తలెత్తింది. గ్రామ సర్పంచ్ జల్దేవార్ దినేష్ యువకుడు కావడంతో గ్రామానికి చెందిన ఇంకోంతమంది యువకులకు మ్మెటివేషన్ చేసిన ఎస్సై వారి సహకారంతో ప్రవాహించే నీటీలోని పెద్ద గుంతను గుళక రాళ్లు, కంకర ఇతర సామగ్రితో పూడ్చి వేయించారు. ప్రస్తుతం సమస్య లేకుండా ప్రయాణికిలకు సుఖాంతం అయింది.ఇదే విషయం అనోటఈనోట మండలంలో పాకీపోయింది. పలువురు ఎస్సై సత్యనారాయణను ప్రశంసలు అందుకున్నారు.

# అభయ హస్తం ఆరు గ్యారంటీలు అందరికి చేరాలి

- ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



వెల్దుర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ప్రజాపాలనలో ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలందరికీ చేరే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసిందని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు.

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలనలో ఆరు గ్యారంటీ పథకాల ఫారాలను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందజేసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ నర్సాపూర్ నియోజకవర్గ స్పెషల్ అధికారి శ్రీనివాస్ హాజరై పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ఆర్జీలు ఏ విధంగా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ నెల 6 వరకు గడువు ఉందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేని వారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా అధికారులు అందజేసిన దరఖాస్తు ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అందజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్ గౌడ్, సర్పంచ్ ఆముద భాగ్యలక్ష్మి, తహసీల్దార్ తులసి రామ్, ఎస్సై మధుసూదన్ గౌడ్, ఏఈపిఆర్ జుంకీలాల్ నంబూద్రి గుప్త, దుర్గాగౌడ్ పిఎస్‌సిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్‌తో పాటు పలువురు ఉన్నారు.

# మేజర్ పంచాయితీల్లో తగ్గిన దరఖాస్తులు

- ఆసక్తి చూపని పట్టణ వాసులు..




అశ్వారావుపేట : పట్టణ వాసులు ఆసక్తి చూపించ లేదో లేక అర్హులు లేరో తెలియదు కానీ నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లో అయిదో రోజు నిర్వహించిన గ్రామ సభల్లో దరఖాస్తుల వెల్లువ తగ్గు ముఖం పట్టాయి. అశ్వారావుపేట,పేరాయిగూడెం ఆసుపాక, గుమ్మడవల్లి, కన్నాయి గూడెం ఈ పంచాయితీలు మేజర్ పంచాయితీ లే,కుటుంబాలు,గృహాలు అధికమే అయినా ఆ మేర దరఖాస్తులు అందకపోవడం విస్మయం కలిగిస్తుంది. అశ్వారావుపేట, పేరాయి గూడెం గ్రామ సభలు కు స్వయానా ఎమ్మెల్యే జారే ఆది నారాయణ సైతం హాజరు అయ్యారు. ఇందులో అందరికీ పథకాలు పై ప్రజలకు అర్థం అయ్యేలా విస్తృత ప్రచారం చేయించాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్,ఎంపీడీఓ శ్రీనివాస రావు, ఏవో నవీన్,ఐబీ ఏఈ కే ఎన్ బి క్రిష్ణ ల పర్యవేక్షణలో జరిగిన గ్రామసభల్లో మొత్తం అయిదు పంచాయితీల్లో 7885 గృహాలు,7625 కుటుంబాలు ఉండగా 3265 దరఖాస్తులు మాత్రమే అందాయి.సగం కూడా మించలేదు. అయిదు రోజుల్లో 25 పంచాయితీలు పరిధిలో 10,525 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

# ‘ఈవో’ను బదిలీ చేయడం సరైనది కాదు

- మేడారం పూజారుల సంఘం



తాడ్వాయి: మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతల మహా జాతర ఇంకా సుమారు నెల రోజుల వ్యవధిలోనే ఉంది, కాబట్టి మేడారం ఈవో రాజేంద్రం ను బదిలీ చేయాలని వస్తున్నా ఊహాగానాలు సరైంది కాదని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం పూజారుల సంఘం పేర్కొంది. బుధవారం మేడారం ఎండోమెంట్ ఆవరణలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడుతూ మేడారం మహా జాతర పట్టుమని నెల రోజుల వ్యవధి ఉందని, ఈ సమయంలో మేడారం ఈవో రాజేంద్రమును బదిలీ చేయాలని వస్తున్నా ఊహగానాలను సరైనది కాదని, దీనిని పూజారుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడి, నూతనంగా ఏర్పడ్డ దేవదాయ శాఖ మంత్రి వచ్చి ఇప్పటివరకు మేడారం వనదేవతల దర్శనానికి రాకపోవడం, పూజారుల సమస్యలు తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందని హెచ్చరించారు. ప్రతిసారి మేడారం మహా జాతరకు సీనియర్లైన ఉన్నతాధికారులను నియమించాలని ప్రభుత్వానికి పదేపదే విన్నవించుకుంటున్న, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో, కొత్త అధికారులతో చాలా సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో ఒక సీనియర్ ఎండోమెంట్ అధికారి నీ బదిలీ చేయడం ఇంతవరకు కరెక్ట్ అని తెలిపారు. నూతన ప్రభుత్వంలోని ఎండోమెంట్ శాఖ మంత్రివర్యులు మేడారంలోని సమస్యలు, పూజారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించి, స్థానిక పూజార్ల- భక్తుల సమస్యలపై సమీక్షించాలని పత్రికా పరంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు పూజారుల సంఘం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో పూజార్లు సిద్దబోయిన మునిందర్, చంద గోపాల్ రావు, కాక సారయ్య, కాక కిరణ్, పెనక సురేందర్, సిద్ధబోయిన మహేష్, సిద్దబోయిన వసంతరావు, పెనక లక్ష్మీనరసు, కుక్కెర పూర్ణచందర్, చంద రఘుపతి, సిద్దబోయిన నితిన్, దెబ్బగట్ల నాగేశ్వరరావు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



తాడ్వాయి : మండలంలోని గంగారం లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు, ఐకెపి ఏపిఎం శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు. ఏ వన్ గ్రేడ్ వరి ధాన్యానికి కింటాకు రూ. 2203, సీ గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐకెపి సిసి నాలి సుజాత, రైతులు గౌరబోయిన బిక్షపతి, తాటి మల్లయ్య, యాలం విక్రమ్, పునెం వేణు, వీరబాబు, చాపల సమ్మయ్య, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మల్లెల లక్ష్మి, బెల్లంకొండ అరుణ, గ్రూపు సభ్యులు, మహిళలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాక్ సైన్యం లక్ష్యంగా

# ఆత్మాహుతి దాడి.. 23 మంది మృతి



పెషావర్: పాకిస్థాన్ సైన్యం లక్ష్యంగా ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 23 మంది మరణించగా, 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. 'పాకిస్థాన్ తాలిబన్' సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న 'తెహ్రీక్–ఈ–జిహాద్–పాకిస్థాన్' అనే ఉగ్రవాద సంస్థ దాడికి బాధ్యత వహిస్తూ ప్రకటన చేసింది. ఈ ఘటనపై పాక్ సైన్యం ఇప్పటి వరకు ప్రకటన చేయలేదు. పాకిస్థాన్– అఫ్గానిస్థాన్ సరిహద్దులోని ఖైబర్ పఖ్తుంక్వా ప్రావిన్స్‌లో ఉన్న 'దేరా ఇస్మాయిల్ ఖాన్' జిల్లాలోని ఓ పాఠశాల భవనాన్ని పాక్ సైన్యం తాత్కాలిక సైనిక స్థావరంగా ఏర్పాటు చేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున పేలుడు పదార్థాలు నింపిన కారుతో ఉగ్రవాదులు పాఠశాల భవనాన్ని ఢీకొట్టారు. ఈ దాడిలో భవనంలోని మూడు గదులు కూలిపోయాయి. దాడి జరిగిన సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నారని, మరణించిన వారిలో ఎక్కువ మంది సాధారణ దుస్తుల్లో ఉండటంతో వారిని గుర్తించడం క్లిష్టంగా మారిందని స్థానిక ప్రభుత్వాధికారి తెలిపారు. ఉగ్రదాడి గురించి సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని.. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అఫ్గానిస్థాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లోని సైనిక స్థావరాలు లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారు. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది ఉగ్రదాడులు 80 శాతం పెరిగాయని పాకిస్థాన్ భద్రతా విభాగం తెలిపింది.

## పావురాలతో బాల్కనీ అంతా పాడవుతోందా.?

# ఈ సింపుల్ చిట్కాలు పాటించండి..



పావురాలు చూడడానికి ఆహ్లాదకరంగా కనిపిస్తాయి. కానీ వాటివల్ల కలిగే ఇబ్బందిమాత్రం ఓ రేంజ్‌లో ఉంటుంది. ముఖ్యంగా అపార్ట్‌మెంట్‌లు, బిల్డింగ్ బాల్కనీల్లో పావురాలు చేసే రచ్చ మామూలుగా ఉండదు. రెట్టలతో బాల్కానీలను దారుణంగా మార్చేస్తాయి. ఇక బాల్కనీలో ఏవైనా ఫర్నిచర్స్ ఉంటే వాటి పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనేలేదు. అయితే మీరు కూడా ఇలాంటి ఇబ్బందిని ఎదుర్కొంటుంటే దీనికి చెక్ పెట్టేందుకు కొన్ని చిట్కాలు అందుబాటులో ఉన్నాయి. ఇంతకీ ఆ చిట్కాలు ఏంటంటే.. సాధారణంగా పావురాలు బాల్కనీలో ఏవైనా ఆహార పదార్థాలు ఉంటే వాటికి ఆకర్షితులవుతాయి. కాబట్టి బాల్కనీల్లో ఎలాంటి ఆహార పదార్థాలు లేకుండా చూసుకోవాలి. ఒకవేళ పెట్టినా వాటిపై మూత పెట్టాలి. పావురాలు బాల్కానీల్లో ఎక్కువ ఏ ప్రదేశాల్లో వచ్చి వాలుతున్నాయో గమనించి.. వాటిపై బర్డ్ స్పైక్స్ లేదా బర్డ్ నెట్టింగ్ వంటి వాటిని ఉపయోగించాలి. ఇలాంటి వాటిని ఏర్పాటు చేయడం వల్ల పావురాలు అక్కడికి రావడం ఆపేస్తాయి. ఇక పావురాలు బాల్కనీలోకి రాకూడదంటే.. గాలికి కదిలే రిఫ్లెక్టివ్ వస్తువులను లేదా విండ్ చైమ్‌లను వేలాడదీయాలి. ఇలా చేయడం వల్ల పావురాలు భయపడి అక్కడికి రావడం మానేస్తాయి. బాల్కనీల్లో పావురాలు గూడు కట్టకుండా చూసుకోవాలి. ఒకవేళ ఏదైనా పావురం గుడు పెట్టడానికి ప్రయత్నిస్తుంటే ఆదిలోనే దానిని తొలగించాలి. ఇలా చేయడం వల్ల పావురాల బెడద తగ్గుతుంది. ఇక పావురాలకు కొన్ని రకాల సుగంధ ద్రవ్యాలు నచ్చవు. అలాంటివి మార్కెట్లో కూడా లభిస్తాయి. వాటిని బాల్కినలో చల్లితే పావురాలు ఆ దారిదాపుల్లోకి కూడా రావు. ఇదిలా ఉంటే పావురాలు బాల్కానీలను పాడుచేస్తున్నాయి కదా అని. వాటిని హింసించడం లాంటివి చేయడం మంచిది కాదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. వాటి ప్రాణాలకు హాని జరగకుండా ఉండే ఇలాంటి మార్గాలనే అన్వేషించాలి.

# వందల ఏళ్లుగా చెక్కు చెదరని చైనా గోడ..



%ప్రపంచంలో ఏడు వింతల్లో ఒకటి గ్రేట్ వాల్ ఆఫ్ చైనా.. అత్యంత పొడవైన ఈ గోడ గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు.. దీనిని 'గ్రేట్ వాల్ ఆఫ్ చైనా' అని కూడా పిలుస్తారు. ఈ గోడ మొత్తం పొడవు 8,850 కిలోమీటర్లు. ఈ గ్రేట్ వాల్ నిర్మాణ పనులు క్రీస్తుపూర్వం ఐదవ శతాబ్దంలో ప్రారంభమై 16వ శతాబ్దంలో ముగిశాయని చెబుతారు. అంటే ఈ గోడ ఎంత పాతదో అర్థం చేసుకోవచ్చు.. ఈ గోడ శతాబ్దాలుగా ఠీవిగా నిలబడి ఉంది. ఇప్పుడు శాస్త్రవేత్తలు ఈ గోడ వేల సంవత్సరాలుగా ఇలా నిలబడటానికి కారణాన్ని కనుగొన్నారు. సైన్స్ అలర్ట్ నివేదిక ప్రకారం చైనా, అమెరికా, స్పెయిన్‌ల పరిశోధకులు ఇటీవల నిర్వహించిన ఒక సహకార అధ్యయనం చారిత్రక కట్టడాలపై బయోక్రస్ట్ ప్రభావాలకు సంబంధించి కొత్త చర్చకు దారితీసింది. నిజానికి లైకెన్లు, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, నాచులు, చిన్న మొక్కలతో కూడిన బయోక్రస్ట్‌లు ఖనిజ ఉపరితలాలపై పెరుగుతాయి. అయితే చారిత్రాత్మక ప్రదేశాల నిర్మాణ సమగ్రతకు ముప్పుగా పరిగణిస్తారు. ఈ జీవులు స్మారక చిహ్నాలకు ముప్పు కలిగిస్తాయా ..! లేదా రక్షిత కవచంగా పనిచేస్తాయా..! చారిత్రక నిర్మాణాల జీవితకాలాన్ని పెంచుతాయా అనే చర్చ ఎల్లప్పుడూ జరుగుతూనే ఉంది. నివేదికల ప్రకారం పరిశోధకుల బృందం గ్రేట్ వాల్ ఆఫ్ చైనాను సుమారు 600 కిలోమీటర్ల మేర సమగ్ర సర్వేను నిర్వహించింది. బయోక్రస్ట్‌లు పురావస్తు ప్రదేశాలను ప్రభావితం చేసే నిర్దిష్ట పరిస్థితులను అర్థం చేసుకోవడానికి పొడి వాతావరణం ఉన్న విభాగాలపై దృష్టి సారించింది. మట్టి నుండి ఇసుక, గులకరాళ్ళ పొరల వరకు నిర్మాణ సామగ్రిని అధ్యయనం చేసిన అధ్యయనంలో శుష్క ప్రాంతాలతో సహా వివిధ పర్యావరణ సవాళ్లకు గ్రేట్ వాల్ అనుకూలతను వెల్లడిస్తుంది. అయితే గోడలోని చాలా పాత విభాగాల్లో నేల మీద బయోక్రస్ట్ లు కనిపించాయని వెల్లడించారు. ఈ సూక్ష్మజీవులు పురాతన నిర్మాణాల సంరక్షణ లేదా క్షీణతకు దోహదం చేస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

# పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు ఊరట



ఇస్లామాబాద్: ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ పాకిస్థాన్ ముస్లింలీగ్ (ఎన్) అధ్యక్షుడు, ఆ దేశ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు భారీ ఊరట లభించింది. అల్ అజీజియా స్టీల్ మిల్లు అవినీతి కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ఆయన్ను నిర్దోషిగా ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం తీర్పు వెలువరించింది. వచ్చే ఎన్నికల్లో గెలిచి నాలుగోసారి ప్రధానిగా చేపట్టాలని ఆశతో ఇటీవల స్వదేశానికి తిరిగివచ్చిన షరీఫ్‌కు ఈ తీర్పు ఉపశమనంగా మారింది. మూడు పర్యాయాలు పాకిస్థాన్ ప్రధానిగా పనిచేసిన నవాజ్ షరీఫ్‌కు అల్ అజీజియా అవినీతి కేసులో శిక్ష పడింది. 2001లో సౌదీ అరేబియాలో తన తండ్రి స్థాపించిన స్టీల్ మిల్లుతో తనకు ఎలాంటి సంబంధం లేదని నిరూపించడంలో విఫలం కావడంతో ఆయనకు అవినీతి నిరోధక న్యాయస్థానం 2018 డిసెంబర్‌లో ఏడేళ్ల పాటు జైలు శిక్ష, భారీ జరిమానా విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైద్య చికిత్సల నెపంతో ఆయన కొన్నేళ్లుగా లండన్‌లోనే ఉండిపోయారు. ఈ ఏడాది అక్టోబర్‌లోనే ఆయన తిరిగి స్వదేశంలో కాలుమోపారు.

## అరెస్టయిన హమాస్ మిలిటెంట్లు..

# కీలక విషయాలు వెల్లడించారు: ఇజ్రాయెల్

తమ లక్ష్యాలు నెరవేరిన తర్వాతే హమాస్‌పై చేస్తోన్న యుద్ధం ఆగుతుందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గల్లాంత్ స్పష్టం చేశారు. అలాగే హమాస్‌కు చెందిన జబాలియా, షెజాయియా బెటాలియన్లు పతనం అంచున ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. అలాగే బందీల విడుదల కోసం హమాస్‌తో కొత్త ఒప్పందాలు ఉంటాయా..? అని మీడియా ప్రశ్నించగా.. ఇజ్రాయెల్ సైనికంగా మరింత ఒత్తిడి తెస్తే.. బందీల విడుదలకు సంబంధించి మరిన్ని ఆఫర్లు వస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. ఆఫర్లు వచ్చినప్పుడు తాము వాటిని పరిశీలిస్తామని చెప్పారు. అంతేగాకుండా కస్టడీలో ఉన్న మిలిటెంట్లు ఆసక్తికర విషయాలు చెప్తున్నారని వ్యాఖ్యానించారు. 'హమాస్‌కు పట్టున్న స్థావరాలను మేం చుట్టుముట్టాం. మాతో పోరాడేందుకు ఏళ్ల తరబడి సిద్ధమైన బెటాలియన్లు ఇప్పుడు పతనం అంచున ఉన్నాయి. లొంగిపోయేవారికి ఎలాంటి హాని తలపెట్టం. ఇప్పటివరకు ఇజ్రాయెల్ సైన్యం అరెస్టు చేసిన వారిలో అక్టోబర్ ఏడున దాడి చేసిన వారు కూడా ఉన్నారు. వారు మాకు ఆసక్తికర విషయాలు చెప్తున్నారు' అని అన్నారు. అలాగే హమాస్ అధిపతి యహ్యా సిన్వర్‌కు హెచ్చరికలు పంపారు. సీనియర్ కమాండర్లు అయినా, కిందిస్థాయి మిలిటెంట్లు అయినా వారందరి పరిస్థితి ఒకేలా ఉంటుందని చెప్పారు. వారు లొంగిపోవడమో లేక చావడమో జరుగుతుందని, మూడో ఆప్షన్ ఉండదన్నారు.గత కొన్నిరోజులగా పదుల సంఖ్యలో హమాస్ మిలిటెంట్లు తమ బలగాల ఎదుట లొంగిపోయినట్లు ఇదివరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. ఇప్పుడు రక్షణ మంత్రి కూడా ఇదే విషయం చెప్పారు. వారిని విచారిస్తున్నట్లు తెలిపారు. అయితే మిలిటెంట్లు లొంగిపోయినట్లు ఇజ్రాయెల్ ఇంతవరకు సాక్ష్యం చూపెట్టలేదు. మరోవైపు తమవారు లొంగిపోయినట్లు వస్తున్న వార్తలను హమాస్ తోసిపుచ్చింది.

## గాజాలో సైన్యం తనిఖీలు.. రోగి మృతి..

# ఆందోళన వ్యక్తం చేసిన డబ్ల్యూహెచ్‌వో




గాజా/జెనీవా: సహాయక బృందాలను సైన్యం సుదీర్ఘ సమయం తనిఖీలు చేయడం వల్ల గాజాలోని రోగులకు అత్యవసర చికిత్స అందడం ఆలస్యమవుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థఆరోపించింది. ఈ పరిస్థితిపై డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తనిఖీల కారణంగా అత్యవసర చికిత్స అవసరమైన ఒక రోగి చనిపోగా.. పలువురు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో వీడియోలు, ఫొటోలను షేర్ చేశారు. ఇజ్రాయెల్ సైన్యాన్ని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. హమాస్ ఉగ్రవాదులను నాశనం చేయడం లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు గాజాపై భీకర దాడులు చేస్తున్నాయి. కాల్పుల విరమణ అనంతరం దాడులను మరింత తీవ్ర తరం చేసిన ఇజ్రాయెల్ సైన్యం, గాజాకు వెళ్లే సరిహద్దులతోపాటు అక్కడి పలు ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకుంది. ఈ క్రమంలో నగరంలో పలు చోట్ల చెక్‌పాయింట్లను ఏర్పాటు చేసింది. శనివారం ఉత్తర గాజాలోని అల్–అహ్లీ ఆసుపత్రికి డబ్ల్యూహెచ్‌వో బృందం ఔషధాలు, అత్యవసర వైద్య సామాగ్రితో బయల్దేరాయి. మార్గం మధ్యలో రెండు సార్లు తనిఖీల పేరుతో సైన్యం డబ్ల్యూహెచ్‌వో బృందాలను అడ్డుకుందని, పాలస్తీనా రెడ్‌క్రాస్ సిబ్బందిని కస్టడీలోకి తీసుకుని విచారించిన తర్వాత విడిచిపెట్టారని టెడ్రోస్ తెలిపారు. తిరుగు ప్రయాణంలో అత్యవసర చికిత్స అవసరమైన రోగితో వెళుతున్న అంబులెన్స్ సిబ్బందిని అడ్డుకుని కొన్ని గంటలపాటు ప్రశ్నించిన తర్వాత విడిచిపెట్టారని, అప్పటికే అంబులెన్స్‌లో ఉన్న రోగి ప్రాణాలు కోల్పోయాడని టెడ్రోస్ ట్వీట్‌లో పేర్కొన్నారు. గాజా ప్రజలకు అవసరమైన వైద్య సాయం పొందే హక్కు ఉందని, యుద్ధ సమయంలో కూడా ఆరోగ్య వ్యవస్థను కాపాడాలని కోరారు. మరోవైపు గాజా జనాభాలో సగం మంది తీవ్ర ఆకలితో అలమటిస్తున్నారని యూఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం వెల్లడించింది. అక్కడి ప్రజలకు అవసరమైన ఆహార సాయం అందించేందుకు మరో సరిహద్దును తెరవాలని ఇజ్రాయెల్ సైన్యాన్ని కోరింది. గాజాలో ప్రతిరోజూ పదిమందిలో తొమ్మిది మంది తీవ్ర ఆకలి బాధను అనుభవిస్తున్నారని, ఆలస్యం చేస్తే ఈ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

## గుండె జబ్బులు దరిచేరకుండా

# ఉండాలంటే మొక్కజొన్న తినాల్సిందే..



మొక్కజొన్న ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఉడకబెట్టి, వేయించి ఏ రూపంలో తీసుకున్నా మొక్కజొన్న ఆరోగ్యానికి మంచిది. మొక్కజొన్నలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరడంలో సహాయపడుతుంది. మొక్కజొన్న పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. మొక్కజొన్నలోని యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మొక్కజొన్నలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. మొక్కజొన్న తినడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. నిత్యం వ్యాయామం చేసేవారు, జిమ్‌కి వెళ్లి వ్యాయామం చేసేవారు ఆహారంలో మొక్కజొన్నను తప్పనిసరిగా తీసుకోవాలి. ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్‌గా కూడా మొక్కజొన్న తీసుకోవచ్చు. బరువు అదుపులో ఉండాలంటే మొక్కజొన్న తినొచ్చు. మొక్కజొన్నలోని ఫైబర్ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా అదనపు కేలరీలు తీసుకోకుండా కూడా దూరంగా ఉండవచ్చు. మొక్కజొన్నలో లుటిన్, జియాక్సంతిన్ అనే రెండు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా ఇది వయస్సు సంబంధిత కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మొక్కజొన్నలో విటమిన్ సి ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే మొక్కజొన్నలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మ వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది.

# చలికాలంలో శరీర ఉష్ణోగ్రతను పెంచే ఆహారాలు.. రోజూ క్రమం తప్పకుండా తినాలి



శీతాకాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. జలుబు, దగ్గు, రుమాటిక్ నొప్పి, జ్వరం వంటి సమస్యలు దండెత్తుతాయి. ఈ కాలంలో శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించుకునే ఆహారాలు తీసుకోవాలి. చలికాలంలో రోజూ 5–6 బాదంపప్పులు తినాలి. ఈ గింజ రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బాదంపప్పులో విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రొటీన్, ఫాస్పరస్, మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. రోజూ ఆహారంలో నువ్వులు తీసుకుంటే ప్రయోజనాలు పొందుతారు. నువ్వులలో జింక్, కాపర్, కాల్షియం, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మొదలైన పోషకాలు ఉన్నాయి. అందుకే నువ్వులను శీతాకాలపు సూపర్‌ఫుడ్‌గా పిలుస్తారు శీతాకాలంలో అధిక రక్తపోటు సమస్య నివారణకు గుమ్మడికాయ విత్తనాలను తినాలి. గుమ్మడి గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం, జింక్, ఐరన్, కాపర్, వివిధ విటమిన్లు ఉంటాయి. వీటిని తింటే చలికాలంలో వచ్చే వ్యాధులు నివారించవచ్చు. చలికాలంలో శరీరం వెచ్చగా ఉండాలంటే వాల్ నట్స్ తినండి. వాల్‌నట్స్‌లో కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇది మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చలికాలంలో అవిసె గింజలు, చియా గింజలు తినడం మర్చిపోకూడదు. ఈ విత్తనాలు జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో కూడా సహాయపడతాయి.

## కోకోనెట్ షుగర్ గురించి మీకు తెలుసా?

# ఇలా వాడితే అమేజింగ్ బెనిఫిట్స్!



పంచదార ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. రుచికి తియ్యగా ఉన్నా కానీ.. వచ్చే దీర్ఘ కాలిక వ్యాధుల గురించి ఊహిస్తే మాత్రం చాలా డేంజర్. అందుకే పంచదారను చాలా తక్కువగా తీసుకోవాలని వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని రకాల పదార్థాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. పంచదారను ఎక్కువగా తీసుకుంటే.. టైప్ – 2 డయాబెటీస్, బరువు పెరగడం, కీళ్ల, మోకాళ్ల నొప్పులు వంటివి వచ్చే ప్రమాదం ఉంది. పంచదారకు బదులు బెల్లం ఉపయోగిస్తే ఆరోగ్య పరంగా చాలా మంచిది. ఈ క్రమంలోనే కోకోనట్ షుగర్ వెలుగులోకి వచ్చింది. చాలా మందికి ఈ కోకోనట్ షుగర్ గురించి తెలీదు. కోకోనట్ షుగర్ తో డ్రింక్స్, స్వీట్స్ ను తయారు చేస్తూ ఉంటారు. ఇది కూడా సాధారణ పంచదారలానే తియ్యగా ఉంటుంది కానీ.. ఎలాంటి హానీ కలిగించదు. మరి ఈ కోకోనట్ షుగర్ లో ఉండే పోషకాలు ఏంటి? ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. కోకోనట్ షుగర్ లో కొబ్బరిలో ఉండే పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఐరన్, కాల్షియం, జింక్, పొటాషియం వంటి మినరల్స్ పెద్ద మొత్తంలో ఉంటాయి. ఈ పోషకాలు ఆరోగ్యానికి చాలా మంచిది. న్యూట్రియంట్లతో నిండి ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలగదు. పంచదారతో పోలిస్తే కోకోనట్ షుగర్ లో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందుకే డయాబెటీస్ ఉన్న వారు కూడా దీన్ని ఎలాంటి సందేహం లేకుండా తీసుకోవచ్చు. ఇది తీసుకోవడం వల్ల బ్లడ్ లో షుగర్ లెవల్స్ పెరవడు. ఈ కోకోనట్ షుగర్ తీసుకోవడం వల్ల.. షుగర్ ఉన్న వారికి ఎలాంటి ముప్పు ఉండదు. మరి ఈ కోకోనట్ షుగర్ లో ఉండే పోషకాలు ఏంటి? ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. కోకోనట్ షుగర్ లో కొబ్బరిలో ఉండే పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఐరన్, కాల్షియం, జింక్, పొటాషియం వంటి మినరల్స్ పెద్ద మొత్తంలో ఉంటాయి. ఈ పోషకాలు ఆరోగ్యానికి చాలా మంచిది. న్యూట్రియంట్లతో నిండి ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలగదు. అంతే కాకుండా కోకోనట్ షుగర్ ఉపయోగించడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. కోకోనట్ షుగర్ లో కూడా ఎంతో కొంత స్వీట్ నెస్ అనేది ఉంటుంది. కాబట్టి మంచిది కదా అని ఎక్కువ మోతాదులో కూడా తీసుకోకూడదు. దీని వల్ల దంతాలు పాడైపోవడం, బరువు పెరగడం, ఇతర వ్యాధులు రావచ్చు. కాబట్టి తగినంత మోతాదులో తీసుకోవడం ఉత్తమం.

# టీ-20 ప్రపంచకప్ లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ ఎప్పుడంటే..?

ఈ సంవత్సరంలో టీ-20 ప్రపంచకప్ 2024 జరుగనున్న విషయం తెలిసిందే. యూఎస్ఏ, వెస్టిండిస్ వేదికలుగా జరిగే ఈ టోర్నీలో 20 జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. వన్డే ప్రపంచ కప్ 2023లో తలపడ్డ దాయాదులు భారత్, పాకిస్థాన్ టీ20 ప్రపంచ కప్ లో మరోసారి తలపడనున్నాయి. పొట్టి టోర్నీ కోసం అధికారిక షెడ్యూల్ ఇంకా ఖరారు కాకున్నా.. క్రికెట్ వర్గాల ప్రకారం.. ఇండో-పాక్ మ్యాచ్ జూన్ 09న జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.
గ్రూపు స్టేజీలో యూఎస్ఏ వేదికగానే భారత్ మ్యాచ్ లు ఆడనుంది. భాతర్ సూపర్ 8కి చేరుకుంటే.. జూన్ 20 నుంచి మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. సూపర్ 08 మ్యాచ్ లు వెస్టిండీస్ లో జరుగనున్నాయని సమాచారం. జూన్ 29న ఫైనల్ మ్యాచ్ బార్బడోస్ వేదికగా జరుగనుందని సమాచారం. టీ-20 ప్రపంచ కప్ లో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారనే ఊహగానాలు వినిపిస్తున్నాయి.




ఐపీఎల్ 2024 ప్రదర్శన ఆధారంగా భారత జట్టు ఎంపిక ఉంటుందని తెలుస్తోంది. భారత్-ఐర్లాండ్ జూన్ 5 న్యూయార్క్, భారత్-పాక్ జూన్ 09న న్యూయార్క్ లో జరుగనుంది. భారత్-యూఎస్ఏ జూన్ 12 న్యూయార్క్, భారత్-కెనడా జూన్ 15న ఫ్లోరిడాలో జరుగనుంది.

# ‘సౌతాఫ్రికా బ్యాటింగ్ ఆర్డర్‌కు అంత సీన్ లేదు.. రెండో టెస్టు భారత్‌దే..’

దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న భారత జట్టు కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో తప్పక విజయం సాధిస్తుందని, టీమిండియా విజయాన్ని అడ్డుకునేంత బ్యాటింగ్ డెప్త్ సౌతాఫ్రికాకు లేదని అంటున్నాడు దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్.
రెండో టెస్టులో భారత విజయం లాంచనమేనని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. తొలి రోజు 23 వికెట్లు నేలకూలిన నేపథ్యంలో సన్నీ.. మ్యమాచ్ ముగిశాక స్టార్ స్పోర్ట్స్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.
గవాస్కర్ మాట్లాడుతూ ‘సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో ఇప్పటికే మూడు వికెట్లను కోల్పోయింది. అదీగాక భారత్ ఆధిక్యంలో ఉంది. నా అభిప్రాయం ప్రకారం అయితే ఈ మ్యాచ్ భారత్ పట్టు జారే అవకాశమైతే లేదు. ఈ మ్యాచ్‌లో భారత్ ఇన్నింగ్స్ విజయం సాధించకపోయినా గెలవడం మాత్రం పక్కా. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ ముందు కొద్దిపాటి లక్ష్యం ఉండే అవకాశముంది. భారత్ ముందు 150 నుంచి 200 పరుగుల లక్ష్యం నిలిపేంత స్థాయి బ్యాటింగ్ డెప్త్ అయితే ప్రస్తుతం దక్షిణాఫ్రికాకు లేదు.. ‘ అని అన్నాడు.
మ్యాచ్ విషయానికొస్తే సిరాజ్ విజృంభణతో తొలి ఇన్నింగ్స్‌లో 55



పరుగులకే సఫారీలు ఆలౌట్ అవగా భారత్.. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 153 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన సౌతాఫ్రికా.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసింది. సౌతాఫ్రికా ఇప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో 36 పరుగులు వెనుకబడి ఉంది. మార్‌క్రమ్ (36 బ్యాటింగ్), డేవిడ్ బెడింగ్‌హామ్ (7 బ్యాటింగ్)లు క్రీజులో ఉన్నారు. కేప్‌టౌన్ పిచ్ తొలి రోజు మాదిరిగానే స్పందిస్తే రెండో టెస్టు మూడో రోజుకు వెళ్లడం కష్టమే.

# సగం ఆట వర్షార్పణం.. రెండో రోజు 46 ఓవర్లే

సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియా - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న మూడు టెస్టులో రెండో రోజు సగం ఆట వర్షార్పణమైంది. బుధవారం పాకిస్తాన్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 313 పరుగులకు ఆలౌట్ చేసిన కంగారూలు..
నేడు 46 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమవగా రెండు వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేశారు. తన చివరి టెస్టు ఆడుతున్న డేవిడ్ వార్నర్ (34), ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (47) లు పెవిలియన్ చేరారు.
ఓవర్ నైట్ స్కోరు 6-0తో ఆరంభించిన ఆసీస్‌కు.. తొలి వికెట్‌కు డేవిడ్ వార్నర్-ఉస్మాన్ ఖవాజాలు 70 పరుగులు జోడించారు. వార్నర్‌ను అఘా సల్మాన్ ఔట్ చేయడంతో ఆసీస్ తొలి వికెట్ కోల్పోయింది. కొద్దిసేపటికే ఖవాజాను ఆమీర్ జమల్ ఔట్ చేశాడు. లంచ్ తర్వాత లబూషేన్ (23 బ్యాటింగ్), స్టీవ్ స్మిత్ (6 బ్యాటింగ్) లు కొద్దిసేపు ఆడాక వెలుతురు మందగించడంతో అంపైర్లు ఆటను తాత్కాలికంగా రద్దు చేశారు.



టీ కు కొద్దిసేపు ముందు వెలుతురులేమి కారణంగా ఆట ఆగిపోగా.. మూడో సెషన్ ఆట ఆరంభానికి ముందే సిడ్నీలో వర్షం మొదలైంది. కొద్దిసేపు చూసిన అంపైర్లు వర్షం ఎంతకూ ఆగకపోవడంతో ఆటను ముందే నిలిపేశారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్.. 197 పరుగులు వెనుకబడి ఉంది.

# ఫేర్‌వెల్ టెస్టులో వార్నర్‌కు నిరాశ..

తన కెరీర్‌లో చివరి టెస్టు మ్యాచ్ ఆడుతున్న ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఆఖరి మ్యాచ్‌లో సెంచరీ చేసి ఆటకు ఘనమైన వీడ్కోలు పలకాలని భావించిన అభిమానులకు నిరాశే ఎదురైంది.
సిడ్నీ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న మూడో టెస్టులో వార్నర్ భాయ్.. తొలి ఇన్నింగ్స్‌లో 68 బంతులు ఎదుర్కుని నాలుగు బౌండరీల సాయంతో 34 పరుగులు మాత్రమే చేశాడు. ఆమీర్ జమల్ బౌలింగ్‌లో స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమీ అయూబ్ క్యాచ్ మిస్ చేయడంతో అతడికి లైఫ్ వచ్చినా దానిని సద్వినియోగం చేసుకోవడంలో వార్నర్ విఫలమయ్యాడు. ఆట రెండో రోజు ఓవర్ నైట్ స్కోరు 6-0తో బ్యాటింగ్‌కు వచ్చిన ఆసీస్ ప్రారంభ ఓవర్లలో నెమ్మదిగా ఆడింది. జమాల్ వేసిన 14వ ఓవర్లో తొలి బంతి వార్నర్ బ్యాట్‌ను ముద్దాడుతూ స్లిప్స్ దిశగా వెళ్లింది. ఫస్ట్ స్లిప్‌లో ఉన్న అయూబ్.. క్యాచ్‌లు వదిలేయడంలో తన సీనియర్ల నుంచి స్ఫూర్తి పొందాడో ఏమో గానీ ఈజీ క్యాచ్‌ను నేలపాలు చేయడంతో వార్నర్‌కు లైఫ్ దొరికింది. కానీ వార్నర్‌ను.. పార్ట్ టైమ్ స్పిన్నర్ అఘా సల్మాన్ ఔట్ చేశాడు. అతడు వేసిన 25వ ఓవర్లో వార్నర్.. స్లిప్స్‌లో బాబర్ ఆజమ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో వార్నర్ ఇన్నింగ్స్ ముగిసింది.
ఒకవేళ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వస్తే వార్నర్‌కు



అదే టెస్టులలో లాస్ట్ ఇన్నింగ్స్ అవుతుంది. కానీ అలా కాకుండా భారీ స్కోరు చేసి పాక్ ముందు భారీ లక్ష్యం పెట్టి ఆ జట్టును త్వరగా ఆలౌట్ చేస్తే వార్నర్ బ్యాటింగ్ మళ్లీ చూసే (టెస్టులలో) అవకాశం లేదు. వార్నర్ ఔట్ అయి పెవిలియన్‌కు వెళ్తుండగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో ఆటగాళ్లతో పాటు ఆట చూడటానికి వచ్చిన సుమారు 22 వేల మంది అభిమానులు.. అతడికి స్టాండింగ్ ఓవియేషన్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ట్విటర్‌లో డేవిడ్ వార్నర్ ఫేర్‌వెల్ కూడా ట్రెండింగ్‌లో ఉంది.

# హాకీ జట్టుకు పెద్ద షాక్

ఈ ఏడాది జరిగే ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తుపై కన్నేసిన భారత మహిళల హాకీ జట్టుకు పెద్ద షాక్ తగిలింది. ప్రతిష్ఠాత్మక ఒలింపిక్ క్వాలిఫయర్ పోటీలకు వైస్ కెప్టెన్ వందన కటారియా దూరమైంది.
చెంపల భాగంలోని ఎముక విరగడంతో వందన టోర్నీ నుంచి తప్పుకుంది. ఆమె చికిత్స తీసుకోనుంది. దాంతో ఆమె స్థానాన్ని యంగ్‌స్టర్ బల్జీత్ కౌర్ భర్తీ చేయనుంది.
‘వందన టోర్నీకి దూరం కావడం దురదృష్టకరం. ప్రాక్టీస్ సెషన్‌లో ఆమె చెంప ఎముక విరిగింది. అందుకని వైద్యులు వందనను విశ్రాంతి తీసుకోవాలని చెప్పారు.



ఫార్వర్డ్ ప్లేయర్ అయిన ఆమె జట్టులో లేకపోవడం పెద్ద లోటు’ అని చీఫ్ కోచ్ జన్నెకె స్కాప్‌మన్ తెలిపింది.
రాంచీ వేదికగా జనవరి 13 న ఒలింపిక్ క్వాలిఫయర్ మొదలవ్వనుంది. గ్రూప్ బిలో ఉన్న టీమిండియా టోర్నీ ప్రారంభం రోజే అమెరికాతో తలపడనుంది. అనంతరం సవితా పూనియా బృందం జనవరి 14న న్యూజిలాండ్‌తో, 16వ తేదీన ఇటలీని ఢీ కొట్టనుంది. ఈ టోర్నీలో ఫైనల్‌కు చేరితే భారత్‌కు ఒలింపిక్ బెర్త్ దక్కనుంది.

# టీ20 లీగ్‌కు వీడ్కోలు.. పొట్టి క్రికెట్ నుంచి వైదొలుగుతాడా..?

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అరోన్ ఫించ్ అభిమానులకు షాకింగ్ న్యూస్ చెప్పాడు. రెండేండ్ల క్రితంవన్డేలకు వీడ్కోలు పలికిన ఫించ్.. తాజాగా టీ20 లీగ్స్‌కు కూడా గుడ్ బై చెప్పేశాడు. మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టు సారథిగా ఉన్న ఫించ్ హెబర్ట్ హరికేన్స్ జట్టుతో మ్యాచ్‌కు ముందు రోజు అతడు బిగ్‌బాష్ లీగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.
ఈ సందర్భంగా ఈ డాషింగ్ ఓపెనర్ ఫ్యాన్స్, జట్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపాడు. ‘ఇన్నేండ్ల నా ప్రయాణంలో వెన్నంటి ఉన్న కుటుంబ సభ్యులు, అభిమానులు, జట్టు సభ్యులకు ధన్యవాదాలు అని ఫించ్ అన్నాడు. అయితే.. బిగ్‌బాష్ లీగ్ చాంపియన్‌గా అవతరించడం కంటే గొప్ప ఫీలింగ్ ఏదీ లేదు. నాకు ఆ టైటిల్ చాలా స్పెషల్. రెనెగేడ్స్ జట్టుకు నా జీవితంలో చాలా ప్రాధాన్యం ఉంది. ఇన్ని రోజులు నాకు సమకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు’ అని ఫించ్ వెల్లడించాడు.
రెనెగ్రేడ్స్ జట్టుకు ఫించ్ రికార్డు స్థాయిలో 11 సీజన్లు సారథిగా వ్యవహరిచాడు. అంతేకాదు ఈ లీగ్‌లో అత్యధిక మ్యాచ్లు ఆడిన, ఎక్కువ రన్స్ కొట్టిన రెండో క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఫించ్ 106 మ్యాచుల్లో 3,311 పరుగులు సాధించాడు. ఈ టోర్నీ చరిత్రలో



అత్యధిక పరుగులు బాదిన క్రికెటర్ క్రిస్ లిన్. ఈ విధ్వంసక బ్యాటర్ 3,638 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.
ఆస్ట్రేలియా గొప్ప బ్యాటర్లలో ఒకడైన ఫించ్.. వన్డేలు, టీ20ల్లో సారథ్యం వహించాడు. అతడి కెప్టెన్సీలో కంగారూ జట్టు 2021లో పొట్టి ప్రపంచకప్‌ను ముద్దాడింది. అయితే.. ఫామ్ లేమి కారణంగా అతడు 2022లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆసీస్ తరఫున 146 వన్డేలు, 103 టీ20లు ఆడిన ఫించ్.. 131 మ్యాచుల్లో కెప్టెన్‌గా వ్యవహరించాడు.

# వార్నర్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

తన కెరీర్‌లో చివరి టెస్టు ఆడుతున్న ఆసీస్ క్రికెట్ జట్టు ఓపెనర్ డేవిడ్ వార్నర్.. ఈ ఏడాది జరుగబోయే టీ20 వరల్డ్ కప్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుంచి పూర్తిగా తప్పుకునే అవకాశాలున్నాయి. మరి టీ20 వరల్డ్ కప్ తర్వాత వార్నర్ ఏం చేస్తాడు..? మైదానంలోకి దిగితే అభిమానులను తన ఆటతో పాటు తనదైన హావభావాలు, డాన్సులతో అలరించే ఈ దిగ్గజ ఆటగాడు.. త్వరలోనే వ్యాఖ్యాతగా అవతారమెత్తనున్నట్టు సమాచారం. ఈ ఏడాది చివర్లో అతడు కామెంటేటర్‌గా అతడు ఎంట్రీ ఇవ్వనున్నట్టు తెలుస్తున్నది.
భారత జట్టు 2024 నవంబర్ డిసెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటన వెళ్లనున్నది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో వార్నర్.. కామెంటేటర్‌గా కొత్త పాత్రలో కనిపించనున్నట్టు క్రికెట్ ఆస్ట్రేలియా వర్గాలు చెబుతున్నాయి. వార్నర్ కామెంట్రీ బాక్స్‌లోకి వస్తే అది అతడి ఫ్యాన్స్‌తో పాటు క్రికెట్ అభిమానులకు పండుగే అని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకూ 112 టెస్టులు ఆడిన వార్నర్.. 204 ఇన్నింగ్స్‌లో 8,729 పరుగులు చేశాడు. ఇందులో 26 సెంచరీలు,



36 అర్ధ సెంచరీలున్నాయి. వార్నర్ శతకాలలో మూడు సెంచరీలు కూడా ఉన్నాయి. సిడ్నీ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న మూడో టెస్టులో భాగంగా తొలి ఇన్నింగ్స్‌లో వార్నర్.. 34 పరుగులు చేసి ఔటయ్యాడు. టెస్టులు, వన్డేల నుంచి తప్పుకున్నా వార్నర్.. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథిగా కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌తో పాటు యూఏఈ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ లీగ్ (ఐఎల్ టీ20)లోనూ ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు.

# కేప్‌టౌన్‌లో బౌలర్ల కేక.. రికార్డులే రికార్డులు

దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా చివరి మ్యాచ్ ఆడుతున్న భారత జట్టు.. కేప్‌టౌన్ టెస్టులో సఫారీలకు ఊహించని షాకివ్వడమే గాక తానేం తక్కువ కాదని వికెట్లను సమర్పించుకుంది.
న్యూలాండ్స్ వేదికగా జరుగుతున్న ఈ టెస్టులో బౌలర్లు తొలి రోజే 23 వికెట్లు పడగొట్టిన విషయం తెలిసిందే. 27 మంది బ్యాటర్లు తొలి రోజు బ్యాటింగ్‌కు రాగా ఇందులో ఒక్కరు కూడా అర్థ సెంచరీ చేయలేదు. ఇది ఓ రికార్డు. కేప్‌టౌన్ టెస్టులో ఇలాంటి రికార్డులు కోకొల్లలుగా నమోదయ్యాయి.
రెండో టెస్టు తొలి రోజే బౌలర్ల విజృంభణతో 23 వికెట్లు నేలకూలాయి. టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక్కరోజే ఇన్ని వికెట్లు పడటం ఇది ఐదో సారి మాత్రమే. గతంలో ఇంగ్లండ్ - ఆస్ట్రేలియా (1888, 27 వికెట్లు), ఆస్ట్రేలియా -ఇంగ్లండ్ (1902, 25 వికెట్లు) , ఇంగ్లండ్ - ఆస్ట్రేలియా (2018, 24 వికెట్లు), ఇండియా - ఆఫ్ఘానిస్తాన్ (2018, 24 వికెట్లు) జట్టు ఆడిన మ్యాచ్‌లు ఈ జాబితాలో ముందున్నాయి. అయితే టెస్టు తొలి రోజులో ఇన్ని వికెట్లు కోల్పోవడం మాత్రం ఇది రెండోసారే. 1902లో ఆస్ట్రేలియా - ఇంగ్లండ్ మధ్య మెల్‌బోర్న్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో మాత్రం ఆట మొదటిరోజే 25 వికెట్లు పడ్డాయి. ఆ తర్వాత నిన్న సౌతాఫ్రికా - భారత్ మ్యాచ్‌లో 23 వికెట్లు కోల్పోవడం గమనార్హం. ఇక దక్షిణాఫ్రికా గడ్డపై టెస్టులలో భాగంగా తొలి రోజు ఇన్ని వికెట్లు కోల్పోవడం ఇదే తొలిసారి. అంతకుముందు గబేరా వేదికగా సౌతాఫ్రికా ఇంగ్లండ్ మధ్య 1896లో జరిగిన టెస్టులో తొలి రోజే ఇరు జట్లూ 21 వికెట్లు కోల్పోయాయి. కానీ 2011లో సౌతాఫ్రికా - ఆసీస్ మధ్య కేప్‌టౌన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో మాత్రం ఆట రెండో రోజు 23 వికెట్లు నేలకూలాయి.టెస్టులలో ఈ శతాబ్దంలో ఇది (55) రెండో అత్యల్ప స్కోరు. అంతకుముందు వెస్టిండీస్.. 2003-



04లో కింగ్‌స్టన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 47 పరుగులకు ఆలౌట్ అయింది. అంతేగాక అంతర్జాతీయ క్రికెట్‌లో నిషేధం నుంచి బయటపడ్డాక ఆ జట్టుకు ఇదే అత్యల్ప స్కోరు. అంతకుముందు సఫారీల లోయెస్ట్ టోటల్ 2018లో శ్రీలంకలో గాలె వేదికగా జరిగిన టెస్టు (73)గా నమోదైంది.
మహ్మద్ సిరాజ్ ఈ మ్యాచ్‌లో 6 వికెట్లతో చెలరేగిన విషయం తెలిసిందే. టెస్టు క్రికెట్ చరిత్రలో తొలి సెషన్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన బౌలర్లలో సిరాజ్ రెండో బౌలర్‌గా నిలిచాడు. అంతకుమందు ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్.. 2015లో 8-15 గణాంకాలతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో భారత లోయరార్డర్ బ్యాటర్లు (ఆరుగురు) డకౌట్‌లతో వెనుదిరిగి ఓ చెత్త రికార్డును మూటగట్టుకున్నారు. అంతకుముందు టెస్టు క్రికెట్‌లో ఒక జట్టు మూడు పరుగుల వ్యవధిలో ఆఖరి ఆరు వికెట్లు కోల్పోగా భారత్ మాత్రం.. ఆఖరి ఆరుగురు బ్యాటర్లు ఒక్క పరుగు చేయకుండానే ఇన్నింగ్స్ ముగించింది.

# ఇంతలోనే అంత విధ్వంసమా..?

## ఒకేరోజు 23 వికెట్లు నేలకూలడంపై సచిన్ ఇంట్రెస్టింగ్ ట్వీట్

భారత్ - దక్షిణాఫ్రికా మధ్య కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో ఇరు జట్ల బౌలర్లు వికెట్ల పండుగ చేసుకున్నారు. రెండు జట్లు ఒక మారు ఆలౌట్ అవడమే గాక రెండో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయింది. దీంతో ఒక్క రోజే 23 వికెట్లు నేలకూలాయి. బౌలర్లు విజృంభించిన తొలి రోజుపై టీమిండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఆసక్తికర ట్వీట్ చేశాడు. ఇది నమ్మశక్యంగా లేదని, తాను ఫ్లైట్ ఎక్కి ఇంటికి వచ్చేలోపే ఓ జట్టు ఆలౌట్ అయిందని ఎక్స్ (ట్విటర్) వేదికగా రాసుకొచ్చాడు. తొలి రోజు మ్యాచ్ ముగిసిన తర్వాత సచిన్ ట్విటర్‌లో స్పందిస్తూ ‘2024లో క్రికెట్ ఒకే రోజు 23 వికెట్లు నేలకూలడంతో మొదలైంది. ఇది నమ్మశక్యంగా లేదు. సౌతాఫ్రికా ఆలౌట్ అయినప్పుడు నేను ఫ్లైట్ ఎక్కాను. ఇప్పుడు (తొలి రోజు ఆట ముగిసేటప్పటికీ) ఇంటికొచ్చి టీవీలో మ్యాచ్ చూద్దామని చూస్తే సౌతాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయిందని కనబడుతోంది. ఈ గ్యాప్‌లో నేను ఏం మిస్ అయ్యాను..?’ అని రాసుకొచ్చాడు. సచిన్ ట్వీట్‌పై నెటిజన్లు కూడా ఫన్నీ మీమ్స్‌తో కామెంట్స్ చేస్తున్నారు.

కేప్‌టౌన్ టెస్టులో తొలి రోజు టాస్ గెలిచిన సఫారీలు మొదట బ్యాటింగ్ ఎంచుకున్నారు. మహ్మద్ సిరాజ్ (6-15) తో పాటు బుమ్రా, ముఖేశ్ కుమార్‌ల ధాటికి సౌతాఫ్రికా విలవిల్లాడింది. ఆ జట్టు తొలి సెషన్ కూడా ఆడకుండానే 55 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ కూడా తడబడింది. 32 ఓవర్లలో 152-4గా ఉన్న భారత స్కోరు.. 34.5 ఓవర్లలో 153పరుగులకే ఆలౌట్ అయింది. టీమిండియా చివరి ఆరుగురు బ్యాటర్లు ఒక్క పరుగు కూడా చేయకుండా పెవిలియన్ చేరారు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన సఫారీలు.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 17 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేశారు.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**